# తొలి అక్షరం

Tholi Aksharam.com

మా అక్షరమే మీ ఆయుధం

## తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 180 శనివారం 18-05-2024 పేజీలు : 5



**విలేకరులు కావలెను**

**తొలి అక్షరం తెలుగు దినపత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


టిఎస్ఆర్టీసీకి భారీగా ఆదాయం 2లో


మోదీ, యోగి ఆదిత్యనాథ్‌లపై కేజ్రీవాల్ వ్యాఖ్యలు... 2లో

అమ్మో.. మమ్మల్ని బ్రతకనివ్వరా.! కోవిషీల్డ్ కాదు.. కోవాగ్జిన్‌తోనూ సైడ్ ఎఫెక్ట్సే.. 2లో

## లోక్ సభ ఎన్నికల్లో విజయంపై బీజేపీ ధీమా..

# ఆ పార్టీ నేతల లెక్కలు ఇవే..

హైదరాబాద్ : తెలంగాణ లోక్ సభ ఎన్నికల ఫలితాలపై బీజెపి భారీ ఆశలు పెట్టుకుంది. ఆది నుంచి డబుల్ డిజిట్ టార్గెట్‌గా ఫోకస్ పెట్టిన కమలదళం.. పోలింగ్ ట్రెండ్ చూసి డబుల్ ధమాకా ఖాయం అని భావిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు, ఓట్లు పెంచుకున్న కాషాయపార్టీ.. లోక్ సభ ఎన్నికల్లో అనూహ్య స్థాయిలో ఓట్ల శాతం పెరుగుతుందని.. మెజారిటీ స్థానాల్లో విజయఢంకా మోగిస్తామని ధీమా వ్యక్తం చేస్తోంది. మోదీ చరిష్మా, అసెంబ్లీ ఎన్నికల తర్వాత పరిణామాలతో రాష్ట్రంలో కమలం వికసిస్తుందని ఆ పార్టీ నేతలు ఫుల్ జోష్‌లో ఉన్నారు.తెలంగాణ లోక్ సభ ఎన్నికలు ముగిశాయి. ఫలితాల కోసం పార్టీలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నవేళ.. పోలింగ్ సరళిని బట్టి ఆయా పార్టీలు తమ పనితీరు, గెలిచే స్థానాలపై లెక్కలు వేసుకుంటున్నాయి.



ఈసారి ఎవరు ఊహించని రీతీలో గణనీయమైన ఓట్ పర్సేంటేజ్ వస్తుందని కాషాయ నేతలు చెబుతున్నారు. సిట్టింగ్ నాలుగు స్థానాలు నిలబెట్టుకోవడంతో పాటు మరో ఆరు నుంచి 8 స్థానాల్లో జయకేతనం ఎగురవేయ బోతున్నాం అంటూ లెక్కలు వేసుకుంటున్నారు. బిజెపికి మోడీ చరిష్మా మొదలు.. రాష్ట్రంలో కాంగ్రెస్ హామీల అమలు వైఫల్యం వరకు ఎన్నో సానుకూల అంశాలు కలిసివచ్చాయని బిజెపి నేతలు చర్చించుకుంటున్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు కాబట్టి ప్రజలు మోడీకే ఓటు వేయాలని డిసైడ్ అయ్యి ఓటు వేసినట్లు అర్థమవుతుందని బిజెపి రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పూర్తిగా డౌన్ కావడం, కాంగ్రెస్ సైతం కేసీఆర్ పాలనను ఫాలో కావడంతో ఆ రెండు పార్టీల కార్యకర్తలు కూడా లోక్ సభ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి మోడీని కేంద్రంలో సమర్ధ ప్రధానిగా మరోసారి చూడాలి అనుకున్నారని లక్ష్మణ్ చెప్పారు. అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి పాజిటివ్ ఇన్ ఫుట్స్ వచ్చాయని.. టార్గెట్ డబల్ ధమాకాతో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో బిజెపి పెద్ద ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుందని చెప్పారు. మోడీ చరిష్మాతో తెలంగాణ లోక్ సభ పోలింగ్ పూర్తిగా బిజెపి వైపు మొగ్గిందని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. సానుకూల అంశాలను ఎక్కడా వదలకుండా.. కాంగ్రెస్ దుష్ప్రచారాలను తిప్పికొట్టడం, ఇంటింటి క్యాంపెయిన్‌తో పాటు పోల్ మేనేజ్మెంట్ సమర్ధవంతంగా నిర్వర్తించడంలో సక్సెస్ అయ్యామని కమలదళం అభిప్రాయ పడుతోంది. అంచనాలన్నీ రెండంకెలపై మాటే అంటూ డబుల్ జోష్‌లో నేతలు ఉన్నారు. అదే జరిగితే రాష్ట్రంలో బిజెపి బలం పెరుగుతుందని.. మళ్లీ వచ్చే అసెంబ్లీలో అధికారం దక్కుతుందని నేతల అంచనాలు వేసుకుంటున్నారు.

కేంద్రంలో అధికారంలోకి వస్తామన్న ధీమాతో ఉన్న బిజెపి రాష్ట్రంలో డబుల్ డిజిట్ లక్ష్యంతో ముందుకెళ్లింది. ఆ దిశగా మొదటి నుంచి ఎన్నికల సమరంలో సై అంది. అలానే పక్కా ప్రణాళికతో ప్రచారం, అగ్రనేతల సభలు, రోడ్ షోలతో హోరెత్తించింది. పోల్ మేనేజ్‌మెంట్ సైతం సమర్ధవంతంగా నిర్వర్తించినట్లు కాషాయ నేతలు చెబుతున్నారు. పోలింగ్ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు మెజారిటీ స్థానాల్లో బిజెపికి పాజిటివ్ ట్రెండ్ కనిపించిందని ఆ పార్టీ నేతలు అంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలతో సంబంధం లేకుండా అత్యధిక పార్లమెంట్ స్థానాలు దక్కించుకుంటున్నామంటూ కేంద్రమంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి టీవీ9తో మాట్లాడుతూ ధీమా వ్యక్తం చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఒకే ఒక్క ఎమ్మెల్యే గెలిచినా వెంటనే 2019 ఎన్నికల్లో నాలుగు ఎంపీ స్థానాలు గెలిచినట్లు ఆయన గుర్తు చేశారు. డబుల్ డిజిట్ టార్గెట్ కచ్చితంగా చేరుకుంటామని కిషన్ రెడ్డి చెప్పారు.భ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం వరకు పక్కా ప్లాన్‌తో బరిలో దిగిన బిజెపి.. దాదాపు 14 స్థానాల్లో గట్టి పోటీ ఇచ్చినట్లు భావిస్తోంది. ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్ మినహా మిగిలిన అన్ని స్థానాల్లో బిజెపి గట్టి పోటీ ఇచ్చిందని నేతలు అంటూన్నారు. గత లోక్ సభ ఎన్నికల్లో బిజెపికి 19 శాతం ఓట్ షేర్ వస్తే..

# నేడు తెలంగాణ కేబినేట్ సమావేశం

- రుణ మాఫీపై మంత్రులతో సమీక్ష

ఇరిగేషన్ అధికారులతో సమీక్ష రుణమాఫీపై సమీక్ష



**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర కేబినేట్ సమావేశం (శనివారం) జరుగనుంది. రాష్ట్ర పునర్విభజన జరిగి పదేండ్లు పూర్తి కానుండటంతో పునర్విభజన చట్టానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్నవి, తెలంగాణ, ఏపీ మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై కేబినేట్ లో చర్చించనున్నారు. . విభజన చట్టంలోని హెడ్ క్వార్టర్స్ అనే పదానికి రెండు రాష్ట్రాలు భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. కేవలం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని మిగతా 2లో


# దేశాన్ని లూటీ చేసిన కాంగ్రెస్: అమిత్ షా



**ఉత్తర్ ప్రదేశ్:** దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజలను లూటీ చేసిందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆరోపించారు. శుక్రవారం ఉత్తర్ ప్రదేశ్‌లోని రాయబరేలి(దినేష్ ప్రతాప్ సింగ్), అమేథీ(స్మృతి ఇరానీ) లోక్‌సభ నియోజకవర్గాలలో బిజెపి అభ్యర్థుల తరఫున ఆయన ప్రచారం నిర్వహిస్తూ బిజెపి బభ్యర్థులు ఇద్దరూ చాలా కష్టపడుతున్నారని, ఈ రెండు నియోజకవర్గాలలో వారి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. చాలా కాలం నిరీక్షణ తర్వాత అయోధ్యలో రామ మందిరం మనకు లభించిందని, అయితే కాంగ్రెస్ మాత్రం సరైన పద్ధతిలో ప్రాణ ప్రతిష్ట జరగలేదని కాంగ్రెస్ నిందిస్తోందని ఆయన చెప్పారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అయోధ్య రామాలయానికి బాబ్రీ తాళం పడుతుందని ఆయన ఆరోపించారు. ఇండియా మిగతా 2లో

## అవినీతి డబ్బును పేదలకు పంచుతాం - మోదీ

- ఈడీ స్వాధీనం సొమ్ము పేదలకే చెందాలి
- పంచేందుకు మార్గాలను అన్వేషిస్తున్నాం
- ఈసారి 400 సీట్లు గ్యారంటీగా గెలుస్తాం
- మూడో సారి అధికారం మాదే - ఉచిత బస్సు పథకంతో మెట్రోకు ముప్పు
- మెట్రో విస్తరణ నిలిచిపోయే ప్రమాదం
- ఉత్తర ప్రదేశ్ ఎన్నికల సభలో మోదీ



**ఉత్తరప్రదేశ్:** అవినీతి కేసుల్లో ఈడీ స్వాధీనం చేసుకుంటున్న డబ్బును పేదలకు తిరిగి పంచే అవకాశాలను అన్వేషిస్తున్నట్లు వెల్లడించారు ప్రధాని మోడీ దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందంటూ విపక్షాలు తరచూ ఆరోపణలు చేస్తున్ననేపథ్యంలో వారికి మోదీ గట్టిగా బదులిచ్చారు. కాంగ్రెస్ హయాంలో ఈడీ నిరుపయోగంగా ఉండిపోయిందని ఆయన పేర్కొన్నారు . ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకిలో నేడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడుతూ, ”గత ప్రభుత్వాల హయాంలో కొందరు వ్యక్తులు అధికార బలంతో తమ పదవులను దుర్వినియోగం చేసి పేదల సొమ్మును దోచుకున్నారు. ఆ డబ్బంతా తిరిగి వారికి చెందాలని కోరుకుంటున్నా. ఇందుకోసం న్యాయబృందం సలహా కోరుతాం. చట్టపరంగా మార్పులు చేయాల్సి వస్తే దానికీ వెనుకాడబోం. దర్యాప్తు సంస్థ స్వాధీనం చేసుకున్న సొత్తును ఏం చేయాలో సలహా ఇవ్వాలని ఇప్పటికే న్యాయవ్యవస్థను కోరా” అని ప్రధాని మిగతా 2లో

# మోడీతో ఏది చెప్పించాలన్న చెప్పిస్తాను: రాహుల్ గాంధీ



**రాయబరేలి:** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇటు కేరళలోని వాయ్ నాడ్ నుంచి, అటు రాయబరేలి నుంచి పోటీచేస్తున్న సంగతి తెలిసిందే. కాగా ఆయన రాయబరేలిలో ప్రచారం చేస్తూ “ నేను ప్రధాని నరేంద్ర మోడీ తో ఏదైనా చెప్పించగలను. నరేంద్ర మోడీ అంబానీ, అదానీ పేర్లను ఎత్తనే ఎత్తరని నేనన్నప్పుడు ఆయన రెండు రోజులు తర్వాత అదానీ, అంబానీ ల పేర్లను ఎత్తారు. ఆ తర్వాత నేను బ్యాంకు ఖాతాలో డబ్బు టకాటక్ వేస్తానని చెప్పాను. నరేంద్ర మోడీ తర్వాత ‘టకాటక్’ అని తన ప్రసంగంలో ప్రస్తావించారు.

ప్రధాని నరేంద్ర మోడీ నుంచి ఏమి చెప్పించాలనుకుంటున్నారో నాకు చెప్పండి. నేను రెండు నిమిషాలలో చెప్పిస్తాను. అలాగే ఆయనతో ఏమి చెప్పించకూడదను కుంటున్నారో అది కూడా చెప్పండి. దానిని కూడా నేను ఆయన చేత చేపిస్తాను” అన్నారు.“ మోడీ ఓటమిని అంగీకరిస్తున్నారు. జూన్ 4 తర్వాత మోడీ ప్రధానిగా ఉండబోరని నేను రాసిస్తాను” అని రాహుల్ గాంధీ అన్నారు.రాయ్ బరేలి లోక్ సభ ప్రచార సభ ర్యాలీలో సోనియా గాంధీ ప్రసంగించారు. ఆ సందర్భంగా సమాజ్ వాదీ పార్టీ నాయకుడు అఖిలేశ్ యాదవ్ కూడ ఉన్నారు. సోనియా గాంధీ తన ప్రసంగంలో 20 ఏళ్లుగా రాయ్ బరేలి ఎంపీగా సేవలందించేందుకు సహకరించినం దుకు ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ఆమె రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. సోనియా గాంధీ తన ప్రసంగంలో “ ఇది నా జీవితంలో పెద్ద ఆస్తి. మీకు గౌరవపూర్వకంగా నేను శిరస్సు వంచుతున్నాను. రాయ్ బరేలి నా కుటుంబం, అమేథి నా ఇల్లు. ఈ రెండు స్థానాలలోని ప్రజలతో నాకు సంబంధం ఉంది.

ఈ సంబంధం పవిత్ర గంగమ్మ వంటిది. రాయ్ బరేలిలో ఇందిరా గాంధీకి ఓ ప్రత్యేక స్థానం ఉంది. నేను ఇందిరమ్మ బాటలో నా పిల్లలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను పెంచాను. రాయ్ బరేలి నాకు అందరినీ గౌరవించమని నేర్పింది. బలహీనులను రక్షించమంది. న్యాయం కోసం పోరాడమంది” అంటూ సోనియా ప్రసంగించారు. “ నేను నా కుమారుడు రాహుల్ గాంధీని మీకు అప్పజెప్పుతున్నాను. అతడు మిమ్మల్ని నిరాశ పరచడు” అన్నారు.

## మాలివాల్ వివాదంపై కేజ్రీవాల్ క్షమాపణ చెప్పాలి : నిర్మలా సీతారామన్



ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎంపి స్వాతి మాలివాల్‌పై దౌర్జన్యం అంశంపై మాట్లాడనందుకు ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ చీఫ్ అర్వింద్ కేజ్రీవాల్‌ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం తూర్పారబట్టారు. ఆయన నిందితుడు బిభవ్ కుమార్‌ను వెంట పెట్టుకుని ‘నిస్సిగ్గు’గా తిరుగుతున్నారని నిర్మల విమర్శించారు. ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ (బిజెపి)కార్యాలయంలో నిర్మలా సీతారామన్ విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, ఆప్ కన్వీనర్ ఈ వివాదంపై మాట్లాడాలని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆప్ మహిళల వ్యతిరేక పార్టీ అని ఆరోపించేందుకు ఆప్ న్యూఢిల్లీ లోక్‌సభ అభ్యర్థి సోమనాథ్ భారతితో సహా పలువురు ఆప్ నేతలపై గల మహిళలపై దాడి ఆరోపణలను ఆమె ఉటంకించారు.నిర్మల కాంగ్రెస్ తీరునూ ఆక్షేపిస్తూ, గర్భవతి అయిన తన భార్యపై దాడి చేసినట్లు ఆరోపణ ఎదుర్కొంటున్న భారతికి గాంధీ కుటుంబ సభ్యులు వోటు చేయనున్నారని ఆరోపించారు. తమ పార్టీ మహిళా ఎంపిపై జరిగిన దాడిపై కేజ్రీవాల్ ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం నమ్మశక్యం కాకుండా ఉన్నదని, ఆమోద్యయోగ్యం కాదని నిర్మల అన్నారు. ముఖ్యమంత్రి అధికార నివాసంలో తనపై కేజ్రీవాల్ వ్యక్తిగత సిబ్బందిలో ఒకరు ‘దౌర్జన్యం చేశారు’ అని మాలివాల్ ఆరోపించారు. ఢిల్లీ పోలీసులు ఈ వ్యవహారంలో ఒక ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి, కుమార్‌ను కేసులో నిందితునిగా పేర్కొన్నారు.

## భారత్ మసాల దినుసుల అమ్మకాలపై నేపాల్ లో నిషేధం




**కాట్మాండు:** భారత్ కు చెందిన ఎవరెస్ట్, ఎండిహెచ్ మసాల దినుసులపై నేపాల్ తాజాగా నిషేధం విధించింది. ఇదివరలో సింగపూర్, హాంకాంగ్ లు కూడా వీటిపై నిషేధం విధించాయి. వాటిలో హానికారక రసాయనాలుండడంతో ఈ నిషేధం విధించింది. నేపాల్‌కు చెందిన ఫుడ్ టెక్నాలజీ అండ్ క్వాలిటీ కంట్రోల్ ఈ రెండు బ్రాండ్ల దినుసులపై పరీక్షలు చేయగా క్యాన్సర్ కారక క్రిమిసంహారిణి ‘ఎథనైల్ ఆక్సైడ్’ ను వీటిలో కనుగొన్నది. దాంతో వాటి అమ్మకాలపైనే కాక, దిగుమతులపై కూడా నిషేధం విధించింది. ఈ విషయాన్ని నేపాల్ ఫుడ్ టెక్నాలజీ డిపార్ట్ మెంట్ ప్రతినిధి మోహన్ కృష్ణ మహారాజన్ తెలిపారు.ఎవరెస్ట్, ఎండిహెచ్ బ్రాండ్ల దినుసులపై న్యూజిలాండ్, అమెరికా, ఆస్ట్రేలియా కూడా దృష్టి సారించాయి. ఫుడ్ సేఫ్టీ రెగ్యులేషన్స్ పాటిస్తున్నాయా లేవా అని చూస్తున్నారు.

# నేడు తెలంగాణ కేబినేట్ సమావేశం

మాత్రమే హెడ్ క్వార్టర్స్‌గా పరిగణించాలని తెలంగాణ అంటుండగా.. హైదరాబాద్‌లోని సదరు కార్పొరేషన్ అన్ని కార్యాలయాలు, భవనాలను హెడ్ క్వార్టర్స్‌గా పరిగణించాలని ఆంధ్రప్రదేశ్ చెబుతోంది. ఈ వివాదాన్ని ముగించేందుకు కేంద్ర ప్రభుత్వం హెడ్ క్వార్టర్స్ అన్న పదానికి స్పష్టతనిస్తూ తెలంగాణ వాదనను సమర్థించగా, ఏపీ దీన్ని అంగీకరించలేదు. ఇలా రెండు రాష్ట్రాల మధ్య వివిధ అంశాలకు సంబంధించి భిన్నమైన అభిప్రాయాలు ఉండడంతో అవి అపరిష్కృతంగానే ఉండిపోయాయి. వీటిపైనే శనివారం జరగనున్న భేటీలో చర్చించనున్నారు.ఆగస్ట్ 15లోపు రైతుల రుణమాఫీ చేసి తీరాలని ముఖ్యమంత్రి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. అందుకు సంబంధించిన నిధుల సమీకరణపై చర్చించనున్నారు. ధాన్యం కొనుగోళ్ల పురోగతిని సమీక్షించి, వచ్చే ఖరీఫ్ పంటల ప్రణాళికపై చర్చ జరగనుంది. రాష్ట్ర ఆదాయం పెంచుకునే దిశగా వనరుల సమీకరణ, ఆదాయ పెంపు ప్రత్యామ్నాయాలపై కేబినేట్‌లో చర్చిస్తారు.కుంగిపోయిన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల రిపేర్లకు సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇటీవలే మధ్యంతర నివేదికను సమర్పించింది. నివేదికలోని సిఫారసులు, తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. జూన్ నుంచి కొత్త విద్యా సంవత్సరం ఆరంభమవుతుంది.

స్కూల్, కాలేజీల ప్రారంభానికి ముందే అవసరమైన సన్నాహక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. విద్యార్థుల నమోదు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్లు పంపిణీ తదితర అంశాలను చర్చించనున్నారు.

కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ బ్యారేజీపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథార్టీ (ఎన్‌డీఎస్‌ఏ) ఇచ్చిన నివేదికపై ఆ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించనున్నారు. వర్షాకాలంలో బ్యారేజీకి మరింత నష్టం వాటిల్లకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన అధికారులతో చర్చించనున్నారు. ఇప్పటికే ఎన్‌డీఎస్‌ఏ చేసిన సిఫార్సులు, ఇప్పటివరకు నీటిపారుదల శాఖ తీసుకొన్న చర్యలు, వర్షా కాలంలోగా చేయాల్సిన పనులపై సమీక్షించనున్నట్లు సమాచారం.మరోవైపు నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా ఈరోజు ఇంజినీర్ ఇన్ చీఫ్‌లు, కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీర్లతో సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఎన్‌డీఎస్‌ఏ సూచనలను అమలు చేయడం, బ్యారేజీ మరమ్మతులకు అయ్యే వ్యయాన్ని ఒప్పందం ప్రకారం గుత్తేదారు భరించడం, దీనికి గుత్తేదారు అంగీకరించకపోతే ఏం చేయాలనే దానిపై సమగ్రంగా చర్చించనున్నట్లు సమాచారం.

మరమ్మతులు చేసినా వరద స్వభావాన్ని బట్టి బ్యారేజీకి నష్టం వాటిల్లదని చెప్పలేమని ఎన్‌డీఎస్‌ఏ పేర్కొన్న నేపథ్యంలో అన్ని అంశాలను కూలంకషంగా చర్చించి కొన్ని నిర్ణయాలు తీసుకోనున్నట్లు సమాచారం. ఈ సమీక్ష వివరాలను రేవంత్ కు ఆయన వివరించనున్నారు.

# అవినీతి డబ్బును పేదలకు పంచుతాం - మోదీ

వ్యాఖ్యానించారు.%ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 400 సీట్లు సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ అంశంపై ప్రధాని మరోసారి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 400 సీట్లు సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ లక్ష్యాన్ని పెట్టుకోవడానికి ప్రజలే కారణమన్నారు. మునుపెన్నడూ లేనంతగా బీజేపీని ప్రజలు ఆదరిస్తున్నారని.. వాళ్లే తమలో విశ్వాసం నింపారని పేర్కొన్నారు.కాగా, తమ పార్టీ బీజేపీ మూడోసారి కూడా అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించబోతుంది. మూడో దఫాలో పేదలు, యువత, మహిళలు, రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తాను, కొత్త ప్రభుత్వంలో వారి కోసం నేను చాలా పెద్ద నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. జూన్ 4 ఎంతో దూరంలో లేదు, తమ ప్రభుత్వం మరోసారి వస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇండియా కూటమిపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఒకవైపు దేశ ప్రయోజనాల కోసం బీజేపీ-ఎన్డీఏ కూటమి కట్టుబడి ఉంటే, మరోవైపు ఇండియా కూటమి దేశంలో అస్థిరత సృష్టించాలని చూస్తుంది. ఇలాంటి వారికి ఓటు వేసి తమ విలువైన ఓటును వృథా చేయకండి అని మోడీ అన్నారు. అలాగే, ఇండియా కూటమి అభ్యర్థి గెలిస్తే వారు మోడీని తిట్టడమే పనిగా పెట్టుకుంటారు. అలాంటి వాళ్ల వల్ల ఎలాంటి పనులు జరగవని తెలిపారు.

500 ఏళ్ల నిరీక్షణ తర్వాత రామమందిరం కల సాకారం అయింది. ఎందరో బలిదానాలు చేసిన తర్వాత మందిర నిర్మాణం జరిగింది. రామ్‌లల్లాను టెంట్ కింద చూసిన వారు ఎంతగానో బాధపడేవారు. మీ ఓటు వల్లే రామమందిర నిర్మాణం జరిగింది. బలమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం వల్లే ఇది సాధ్యమైంది. కానీ రామమందిరంపై సుప్రీంకోర్టు నిర్ణయాన్ని కాంగ్రెస్ మార్చాలనుకుంటుంది. వారు వస్తే రామ్‌లల్లాను మళ్లీ టెంట్‌కు తరలిస్తారని మోడీ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి కుప్పకూలడం కాయం అయిందని అన్నారు. చాలా రాష్ట్రాలలో అమలు చేస్తున్న ఉచిత బస్సుప్రయాణం వల్ల భారీగా మెట్రోలకు నష్టం వస్తుందన్నారు.. గణనీయంగా వాటి ఆదాయం పడిపోతున్నదని, దీనితో నిర్వహణ కష్టసాధ్యమవుతుందన్నారు.. అలాగే దీని ప్రభావంతో మెట్రో విస్తరణ కూడా నిలిచిపోయే ప్రమాదం ఉందని మోదీ అభిప్రాయపడ్డారు..లోక్‌సభ ఎన్నికల తర్వాత విదేవీ పర్యటనల కోసం ఇద్దరు యువ నాయకులు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని తనకు తెలిసిందని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీతోపాటు రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్‌పై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఉత్తర్ ప్రదేశ్‌లోని ఫతేపూర్ లోక్‌సభ నియోజకవర్గంలో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన ప్రధాని మోదీ రాహుల్, అఖిలేష్ యాదవ్‌ల పేర్లను నేరుగా ప్రస్తావించకుండా మాట్లాడుతూ కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీల కలలు చెదిరిపోయాయని, జూన్ 4 తర్వాత ఓటమి నిందను ఎవరిపై వేయాలని ఆ రెండు పార్టీలు ఆలోచిస్తున్నాయని అన్నారు. ఫలితాల తర్వాత విదేశీ ప్రయాణానికి వారిద్దరూ టికెట్లు బుక్ చేసుకున్నట్లు తనకు ఒకరు చెప్పారని కూడా ఆయన అన్నారు.ఉత్తర్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ మనుగడే లేదని, అయినప్పటికీ ఒక కుటుంబ గౌరవాన్ని కాపాడేందుకు యావత్ కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ మధ్య పోలికలు బలంగా ఉన్నాయని, అందుకే ఆ పార్టీలకు చెందిన ఇద్దరు యువ నాయకులు ప్రతి ఎన్నికల ముందు పొత్తు పెట్టుకుంటుంటారని ఆయన అన్నారు. ఆ రెండు పార్టీలు కుటుంబాలకే పరిమితమై పోయాయని, ఆ ఇద్దరు నాయకులు అవినీతి చేసేందుకే రాజకీయాలు చేస్తారని, తమ ఓటు బ్యాంకును ఆకట్టుకునేందుకు ఎంతకైనా తెగిస్తారని, వారిద్దరూ నేరస్థులను, మాఫియాలను ప్రోత్సహిస్తారని, ఆ రెండు పార్టీలు తీవ్రవాదుల పట్ల సానుభూతిని ప్రదర్శిస్తుంటాయని ప్రధాని విరుచుకుపడ్డారు. ఐదవ దశలో మే 25న ఫతేపూర్‌లో పోలింగ్ జరగనున్నది. బిజెపి అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపి నిరంజన్ జ్యోతి పోటీ చేస్తున్నారు.ఎన్నికల్లో దేశం కోసం పనిచేసే ఎన్డీఏ, దేశంలో అస్థిరతను పెంచే ఇండియా కూటమి మధ్య పోరు జరుగుతోందని ప్రధాని మోడీ అన్నారు. దేశ ప్రజలు బీజేపీవైపే ఉన్నారని.. ఎన్డీఏ విజయం ఖాయమని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉత్తర ప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాన మోడీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. . మా ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టబోతుందన్నారు. గెలిచినత పేదల కోసం ఎన్నో నిర్ణయాలు తీసుకోబోతున్నామని చెప్పారు. మీ ఓటు వల్లే రామమందిరం నిర్మాణం జరిగిందన్నారు. బలమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం వల్లే రామమందిరం సాధ్యమైందని ప్రధాని అన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే.. వాళ్లు మోడీని తిట్టడమే పనిగా పెట్టుకుంటారన్నారు. తిట్టడం కోసం మనం ఎరినైనా ఎన్నుకుంటామా?.. అలాంటి వాళ్ల వల్ల పనులు జరుగుతాయా?.. మనకు పనులు చేసే వ్యక్తి కావాలని మోడీ అన్నారు. హైదరాబాద్ ఎల్లారెడ్డిగూడలో దారుణం జరిగింది. ప్రియుడి మోజులో కట్టుకున్న భార్తను సుఫారీ ఇచ్చి హత్యచేయించింది ఓ భార్య. గుండెపోటుతో మరణించాడని ఎవ్వరికీ అనుమానం రాకుండా దహనసంస్కారాలు కూడా చేసింది.ఈ ఘటన జరిగిన మూడు నెలల తర్వాత నిందితుడు లొంగిపోవడంతో అసలు విషయం బయటపడింది.

మధురానగర్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఎహైదరాబాద్ లోని ఎల్లారెడ్డి గూడలో జయప్రకాశనగర్ లోని శిఖర అపార్ద్ మెంట్ లో నివాసం ఉండే సీసీ కెమెరా టెక్నీషియన్ విజయ్ కుమార్(40)కు భార్య శ్రీలక్ష్మి (33), ఇద్దరు మగ పిల్లలు (9, 8 ఏండ్లు) ఉన్నారు. కొంత కాలంగా బోరబండకు చెందిన రాజేశ్ (30)తో శ్రీలక్ష్మి వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తోంది. వీళ్ల బంధానికి తన భర్త అడ్డుగా ఉన్నాడని భావించిన శ్రీలక్ష్మి ప్రియుడితో కలిసి మర్డర్ కు ప్లాన్ చేసింది. భర్త పేరు మీద మేడ్చల్, ఎల్లారెడ్డిగూడలో సొంత ఇండ్లు ఉన్నాయి. భర్తను హత్య చేయించి ఎంజాయ్ చేద్దాం అనుకుంది. ఎల్లారెడ్డిగూడలో ఉంటున్న ఇల్లు వాస్తు బాగో లేదని చెప్పి శిఖర అపార్టమెంట్ కు మకాం మార్పించి మర్డర్ కు ప్లాన్ చేసింది.

# దేశాన్ని లూటీ చేసిన కాంగ్రెస్: అమిత్ షా


కూటమి పార్టీలు వారసత్వ రాజకీయాలు చేస్తున్నాయి. తన కుమారుడు ముఖ్యమంత్రి కావాలని లాలూ ప్రసాద్ కోరుకుంటున్నారు. తన మేనల్లుడు సిఎం కావాలని మమతా బెనర్జీ భావిస్తున్నారు. తన కుమారుడు ప్రధాని కావాలని సోనియా గాంధీ ఆశిస్తున్నారు. రాయబరేలి, అమేథీ సీట్లు తమవేనని ఆ కుటుంబం చెప్పుకుంటోంది. దీన్ని నిర్ణయించేంది ప్రజలేనని నేను భావిస్తున్నాను.ఏ ఒక్క కుటుంబానికి ఏ సీటు రిజర్వ్ చేయలేదు అని అమిత్ షా వ్యాఖ్యానించారు. 370వ అధికరణకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఏనాడూ చర్యలు తీసుకోలేదని, కాని ప్రధాని మోడీ ఆ అధికరణను రదుచేసి దేశంలో తీవ్రవాదాన్ని కట్టడి చేశారని ఆయన చెప్పారు. పాక్ ఆక్రమిత కశ్మీరుకు భారత్‌కే చెందుతుందని, ఈ విషయంలో తాము భయపడే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్‌ను అవినీతి పార్టీగా ఆయన అభివర్ణిస్తూ అనేక సంవత్సరాలపాటు ఆ పార్టీ దేశాన్ని లూటీ చేసిందని, అవినీతికి పాల్పడిన నాయకులందరినీ మోడీ ప్రభుత్వం జైలుకు పంపుతుందని అమిత్ షా ప్రకటించారు. ఉత్తర్ ప్రదేశ్‌లో సాగుతున్న డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని ఆయన కీర్తిస్తూ ప్రధాని మోడీ నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన చెప్పారు. యుపికి 14 ఎక్స్‌ప్రెస్‌వేలు, ఒక మెట్రో వ్యవస్థ, మెడికల్ కాలేజీలు, ఫిల్మ్ సిటీ, టాయ్ పార్కు వంటివి అనేకం వచ్చాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గూండాలను ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తరిమికొట్టారని ఆయన చెప్పారు.కాగా..గాంధీ కుటుంబానికి కంచుకోటలుగా ఉన్న రాయబరేలి, అమేథీ నియోజకవర్గాలపై ప్రస్తుతం అందరి దృష్టి ఉంది. కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ప్రాతినిధ్యం వహించిన రాయబరేలి నుంచి ఈసారి రాహుల్ గాంధీ పోటీ చేస్తుండగా గత ఎన్నికల్లో రాహుల్ ఓటమి చెందిన అమేథీ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గాంధీ కుటుంబానికి విధేయుడైన కిషోరీ లాల్ శర్మ పోటీ చేస్తున్నారు. అమేథీలో బిజెపి అభ్యర్థిగా కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ పోటీ చేస్తున్నారు.ప్రధాని నరేంద్ర మోదీకి 400 సీట్లు ఎందుకు ఇవ్వాలి? అనే విషయం ప్రజలకు తెలుసునని... ప్లాన్ 'ఏ' అనే తమ గెలుపు సక్సెస్ రేటు 60 శాతం ఉన్నప్పుడు ప్లాన్ 'బి' అవసరం లేదన్నారు. శుక్రవారం ఆయన ఓ జాతీయ ఛానల్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా 'జూన్ 4న బీజేపీకి 272 సీట్లు రాకపోతే ఎలా? ప్లాన్ బీ ఏమిటి?' అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. దానికి అమిత్ షా తనదైన శైలిలో సమాధానం చెప్పారు.తమకు ప్లాన్ 'బీ' పరిస్థితి రాదని ధీమా వ్యక్తం చేశారు. 60 కోట్ల లబ్ధిదారుల సైన్యం మోదీకి అండగా ఉందన్నారు. వారికి ఎలాంటి కులం, వయస్సుతో సంబంధం లేదన్నారు. మోదీ అంటే ఏమిటో... ఆయనకు 400 సీట్లు ఎందుకివ్వాలో ప్రజలకు తెలుసునన్నారు. తమ గెలుపు ఖాయమైనప్పుడు ప్లాన్ బీ ఎందుకు? అన్నారు. ప్రధాని మోదీ అఖండ మెజార్టీతో తిరిగి ప్రధాని కావడం ఖాయమన్నారు. తమకు గత పదేళ్లుగా రాజ్యాంగాన్ని మార్చడానికి కావాల్సిన బలం ఉందని, కానీ తాము ఎన్నడూ అలా చేయలేదన్నారు. రాజ్యాంగాన్ని మార్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే ఉందని మండిపడ్డారు.ఎన్నికల ప్రచారం కోసం కేజ్రీవాల్ ఎక్కడకు వెళ్లినా... ప్రజలకు మాత్రం మద్యం కుంభకోణమే గుర్తుకు వస్తుందన్నారు. ఇండియా కూటమి గెలిస్తే తాను జైలుకు వెళ్లనవసరం లేదని కేజ్రీవాల్ అన్నట్లుగా తాను నేరుగా వినలేదని అమిత్ షా తెలిపారు. ఆ మాటలు అని ఉంటే కనుక అంతకుమించిన ధిక్కారం మరొకటి ఉండదన్నారు. ఎన్నికల గెలుపోటముల ఆధారంగా కోర్టు నిర్ణయాలు తీసుకుంటుందా? అని ప్రశ్నించారు.

# అమ్మో.. మమ్మల్ని బ్రతకనివ్వరా.!

# కోవిషీల్డ్ కాదు.. కోవాగ్జిన్‌తోనూ సైడ్ ఎఫెక్ట్సే..

**ఢిల్లీ:** మొన్న కొవీషీల్డ్.. ఇప్పుడు కోవాక్సిన్.. కొవిడ్-19 వ్యాక్సిన్లపై వరుసగా వస్తున్న అధ్యయనాలు ప్రజల్ని భయపెడుతున్నాయి. కొవిషీల్డ్ వ్యాక్సిన్‌తో సైడ్ ఎఫెక్ట్స్ వస్తున్నాయని ఇటీవల ఓ అధ్యయనంలో వెల్లడి కాగా.. ఇప్పుడు.. కోవాగ్జిన్ టీకా తీసుకున్న వారిలోనూ తీవ్ర ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు బనారస్ హిందూ యూనివర్సిటీ సర్వేలో తేలడం కలకలం రేపుతోంది. బ్రిటన్‌కు చెందిన ఆస్ట్రాజెనెకా సంస్థ తయారు చేసిన కొవిషీల్డ్ వ్యాక్సిన్‌తో దుష్ప్రభావాలు కలుగుతాయనే ప్రచారంతో ఇటీవల తీవ్ర దుమారం రేగింది. సరిగ్గా ఇలాంటి సమయంలోనే..

కోవాగ్జిన్‌కు సంబంధించి ఓ తాజా అధ్యయనం సైతం ఆందోళన కలిగిస్తోంది.భారత్ బయోటెక్ కంపెనీకి చెందిన కోవాగ్జిన్ తీసుకున్న వారిలోనూ సైడ్ ఎఫెక్ట్స్ తలెత్తినట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది. కోవాగ్జిన్ టీకా తీసుకున్న వారిలో మూడో వంతు మంది తొలి ఏడాదిలోనే తీవ్ర ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడినట్లు బనారస్ హిందూ యూనివర్సిటీ తన అధ్యయనంలో తేల్చింది. వర్సిటీ పరిశోధక బృందం ఏడాదిపాటు పరిశీలించగా.. దాదాపు మూడింట ఒక వంతు మంది ప్రతికూల ప్రభావాలు చెప్పినట్లు సర్వేలో వెల్లడించింది. బనారస్ హిందూ యూనివర్సిటీ అధ్యయనంలో 635 మంది టీనేజర్లు, 291 మంది పెద్దలు మొత్తం 926 మంది పాల్గొన్నారు. వీరిలో 304 మంది టీనేజర్లు, 124 మంది పెద్దలు శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ఎదుర్కొంటున్నట్లు నివేదించారు. 10 శాతం మందిలో చర్మ సమస్యలు, సాధారణ రుగ్మతలు, మరికొందరిలో నరాల సంబంధిత సమస్యలు, కంటి సమస్యలు, మహిళల్లో రుతుక్రమ సమస్యలు వచ్చినట్లు అధ్యయనంలో




వెల్లడైంది.కోవాగ్జిన్ తీసుకున్నవారిలో 30 శాతం మంది ఏడాది తర్వాత ఆరోగ్య సమస్యలతో సతమతం అయినట్లు బీహెచ్‌యూ పేర్కొంది. ఇదిలావుంటే.. కోవాక్సిన్‌పై కొన్ని అధ్యయనాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో భారత్ బయోటెక్ స్పందించింది. కోవాక్సిన్‌పై అనేక అధ్యయనాలు అద్భుతమైన భద్రతా ట్రాక్ రికార్డ్‌ను ప్రదర్శించాయని భారత్ బయోటెక్ వెల్లడించింది. కోవిడ్-19 వ్యాక్సిన్ తీసుకున్న సంవత్సరం తర్వాత స్ట్రోక్, గ్విలియన్-బారే సిండ్రోమ్ ఆందోళనలను అధ్యయనం చేసిన తర్వాతే.. కోవాగ్జిన్ అద్భుత సేఫ్టీ ట్రాక్ రికార్డ్ సొంతం చేసుకుందని భారత్ బయోటెక్ తెలిపింది. మొత్తంగా.. కోవిషీల్డ్‌తో సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయని ఇటీవల వెల్లడి కాగా.. ఇప్పుడు కోవాగ్జిన్‌తోనూ అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నట్లు రిపోర్ట్ రావడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది

# టిఎస్ఆర్టీసీకి భారీగా ఆదాయం

**- పోలింగ్ కోసం ప్రత్యేక బస్సులు ఎపికి అదనంగా వెయ్యి బస్సులు**

**- తెలంగాణలో 1500 బస్సుల రన్నింగ్**

**-13న 54 లక్షల మంది ప్రయాణం ఏకంగా 24.22 కోట్ల ఆదాయం**

**- 14న అంతే సంఖ్యలో ప్రయాణీకుల తిరుగుటపా**

**ఈసారి రూ.15 కోట్ల ఆదాయం మహాలక్ష్మీ పథకం ద్వారా రూ 9 కోట్లు**



లోక్‌సభ ఎన్నికలు టీఎస్‌ఆర్టీసీకి భారీగా ఆదాయం తెచ్చిపెట్టాయి. ఎన్నికల సమయంలో 2,500 పైచిలుకు బస్సులను రెండు తెలుగు రాష్ట్రాలకు ఆర్టీసీ నడిపించింది. తెలంగాణలో సుమారు 1,500 బస్సులు, ఆంధ్రపదేశ్‌కు దాదాపు వెయ్యికి పైగా బస్సులను తిప్పింది. జేబీఎస్, ఎంబీబీఎస్ వంటి ప్రధాన బస్టాండ్‌లతో పాటు ఎల్బీనగర్, ఉప్పల్, కూకట్‌పల్లి, మియాపూర్, ఆరాంఘర్ తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడిపించింది. దీంతో రవాణా సంస్థకు 23 గంటల్లోనే పెద్దఎత్తున ఆదాయం సమకూరింది.పోలింగ్ రోజైన ఈ నెల 13న ఆర్టీసీ బస్సుల్లో 54 లక్షల మంది ప్రయాణించారు. తద్వారా సంస్థకి రూ.24.22 కోట్ల ఆదాయం సమకూరింది. ఇక ఎన్నికల తెల్లారి 54 లక్షల మంది ప్రయాణించారు. టికెట్ కొనుగోలు చేసిన వారి ద్వారా ఆదాయం రూ.15 కోట్లు సమకూరాయని అధికారులు తెలిపారు. ఇందులో మహాలక్ష్మి ఉచిత ప్రయాణంతో రూ.9 కోట్లు ఉన్నాయని వెల్లడించారు. అయితే ఈ మొత్తాన్ని ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది.

## మోదీ, యోగి ఆదిత్యనాథ్‌లపై కేజ్రీవాల్ వ్యాఖ్యలు...

**- తీవ్రంగా మండిపడిన రాజ్‌నాథ్ సింగ్**

**-2024 ఎన్నికల తర్వాత అమిత్ షా ప్రధాని కావడం ఖాయమన్న కేజ్రీవాల్**

**- బీజేపీ మరోసారి గెలిస్తే యూపీ సీఎం ఆదిత్యనాథ్‌ను పదవి నుంచి తొలగిస్తారన్న ఢిల్లీ సీఎం**

**- కేజ్రీవాల్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన రాజ్‌నాథ్ సింగ్**

**- కేజ్రీవాల్ అర్ధంపర్ధం లేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శ**



ప్రధాని నరేంద్రమోదీపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యల మీద కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మండిపడ్డారు. యూపీలోని రాజాజీపురంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ... మోదీ పదవీ విరమణ చేయనున్నారని, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను పదవి నుంచి తొలగిస్తారని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారని... ఇవి అర్ధరహితమైనవి అన్నారు. 2024 ఎన్నికల తర్వాత మోదీ ప్రధాని పదవిలో ఉండరని కేజ్రీవాల్ చెబుతున్నారని, ఆయన మాటలు విని ఆశ్చర్యపోయానన్నారు.కేజ్రీవాల్ ఇప్పుడే మధ్యంతర బెయిల్‌పై బయటకు వచ్చారని గుర్తు చేశారు. జూన్ 1 తర్వాత తిరిగి జైలుకు వెళ్లాల్సి ఉందన్నారు. భారత ప్రధాని గురించి అర్థంపర్థం లేని మాటలు మాట్లాడటం సరికాదన్నారు. కేవలం 2024లోనే కాదని... 2029లో కూడా దేశం మొత్తం మోదీయే ప్రధాని కావాలని కోరుకుంటోందన్నారు.

యోగి ఆదిత్యనాథ్‌పై కూడా కేజ్రీవాల్ వ్యాఖ్యలు చేశారని, బలమైన, సమర్థమైన నాయకత్వం గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అబద్ధాలతో రాజకీయం చేయలేమని ఆయనకు తాను హితవు పలకాలనుకుంటున్నానని పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం చిక్కుల్లో పడుతుందన్న విపక్షాల ఆరోపణలను రాజ్‌నాథ్ సింగ్ కొట్టి పారేశారు. ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఎదురైంది ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు మాత్రమేనని గుర్తుంచుకోవాలన్నారు.కాగా, గురువారం కేజ్రీవాల్ మాట్లాడుతూ... 2025లో 75 ఏళ్లు నిండిన అనంతరం ప్రధాని మోదీ రాజకీయాల నుంచి రిటైర్ అవుతారని వ్యాఖ్యానించారు. అమిత్ షా తదుపరి ప్రధాని కావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఇప్పుడు అమిత్ షా కోసమే మోదీ ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే రెండు నెలల్లో యూపీ సీఎం ఆదిత్యనాథ్‌ను సీఎం పదవి నుంచి తొలగిస్తుందన్నారు. ఈ వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ సింగ్ పైవిధంగా స్పందించారు.

# తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.

ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.



పి.సైదులు
ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# కరెంట్ లేక అల్లాడుతున్న పెద్దనాగరం స్టేజ్

- అర్థరాత్రివేళా గంటల తరబడి కోతలు
- అల్లాడుతున్న పిల్లలు,వృద్ధులు,మహిళలు
- నిద్రలేమితో అవస్థలు పడుతున్న ప్రజలు



**తొలి అక్షరం/నర్సింహులపేట,మే17:** నర్సింహులపేట మండలం పెద్దనాగరం స్టేజ్ గ్రామ ప్రజలకు గంటల తరబడి కరెంట్ లేక ప్రజలకు ప్రత్యక్ష నరకం చూపిస్తున్నాయి.గత నాలుగురోజుల నుంచి రాత్రి వేళలో గంటల తరబడి కోతలు విధిస్తుండటంతో ప్రజల పాట్లు వర్ణనాతీతంగా ఉన్నాయి.పగలు ఎండ వేడిమి వల్ల వచ్చే వేడిగాలులకు,రాత్రి వేళలో కరెంట్ లేక దోమలతో మహిళలు,పిల్లలు,వృద్ధులు నరకయాతన పడుతున్నారు.రాత్రి అయితే ఉక్కపోతతో జనం ఇక్కట్లకు గురవుతున్నారు.మంచి నీటి సరఫరా లేక తాగు నీటికి ఇబ్బందులు పడుతున్నారు.ఇటీవల కురిసిన వర్షానికి విద్యుత్ కోతలతో ప్రజలు కరెంట్ లేక ఇబ్బందులను ఎదుర్కుంటున్నారు.తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం



**తొలి అక్షరం/నర్సింహులపేట,మే17:** నర్సింహులపేట మండలానికి చెందిన కొమ్ములవంచ గ్రామంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 331వ ఆరాధన మహోత్సవం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.మొదటగా విశ్వకర్మ పతాకావిష్కరణ చేసి అనంతరం గణపతి పూజ, పుణ్యాహవాచనం,వీరబ్రహ్మేంద్ర స్వాములవారి పూజా,హెూమ కార్యక్రమాలు భక్తి ప్రభక్తులతో నిర్వహించి ధూప దీప నైవేద్యములు సమర్పించారు. ఈ కార్యక్రమంలో దాసరోజు వీరాచారి,దాసరోజు వెంకటేశ్వరచారి, పానుగంటి దేవేంద్రాచారి,దాసరోజు సత్యనారాయణచారి,రామాచారి,వేణుగోపాల్ రాజశేఖర్, మోత్కూరి శ్రీనివాస్,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించండి

- మిర్యాలగూడ అసెంబ్లీ ఇంచార్జ్ ఏలే భాస్కర్



**తొలి అక్షరం/మిర్యాలగూడ,మే17:** మిర్యాలగూడ నందిపాడ్ బృందావన్ గార్డెన్ లో బీజేపీ మిర్యాలగూడ అభ్యర్థి గుజ్జల ప్రెమేందర్ రెడ్డి గెలుపు కోసం ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ అసెంబ్లీ ఇంచార్జ్ ఏలే భాస్కర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్యకర్తలను ఉద్దేశించి గ్రాడ్యుయేట్ ఓటర్లను కలుసుకొని మొదటి ప్రాధాన్యత ఓటును బీజేపీ కి వేయించేలా చూడాలని నిరుద్యోగ,విద్యా సమస్యల పరిష్కారానికి బీజేపీ మాత్రమే ఆలోచన చేస్తుంది. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు దోచుకొని దాచుకోవడానికి మాత్రమే ఈ ఎన్నికలను చూస్తుంది కావున విద్యావంతులు,మేధావులు అలోచించి పనిచేసే వారికీ అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు,అసెంబ్లీ కన్వీనర్ సజ్జల నాగిరెడ్డి,పట్టణ అధ్యక్షకార్యదర్శిలు తుమ్మలపల్లి హనుమంతరెడ్డి, చిలుకూరి శ్యామ్,బంటు గిరి జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తం,అశోక్ రెడ్డి, లచ్చిరెడ్డి కొండేటి సరిత శేఖర్,కంచుకోమ్ముల వేణు,నక్క రవిబాబు, దసరాజు శివ రమణ,మండల అధ్యక్షులు సంబమూర్తి, జానకిరామ్,పులి విద్యాసాగర్,లచ్చిరెడ్డి, వెంకట్ రెడ్డి లు పాల్గొన్నారు.

## శ్రీ యోగానంద లక్ష్మి నర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు



**తొలి అక్షరం/నర్సింహులపేట, మే17:** మండల కేంద్రములోని కపిలగిరిపై వెలిసిన శ్రీ యోగనంద లక్ష్మి నర్సింహ స్వామి బ్రహ్మోత్సవాలను ఈ నెల 21 న ప్రారంభమవుతున్నట్లు శ్రీ యోగానంద లక్ష్మీ నర్సింహ స్వామి సేవా సమితి కమిటీ సభ్యులు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ నెల 21 నుండి 26 వరకు శ్రీ యోగానంద లక్ష్మీ నర్సింహస్వామి ధర్మకర్తల పాలక మండలి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నారు. వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లను సమితి కమిటీ సభ్యులు పర్యవేక్షిస్తున్నారు. అనంతరం మహానీరాజనం, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయి. కావున వివిధ గ్రామాల నుంచి వచ్చే భక్తులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయగలరని ఆలయ కమిటీ పిలుపునిచ్చింది. వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, తీర్థ ప్రసాదములు స్వీకరించవలెనని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి సేవా సమితి సభ్యులు తెలిపారు.

# గ్రామ శతాబ్ది వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి

- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించిన దొంతి





**తొలి అక్షరం/చెన్నారావుపేట,మే17:** చెన్నారావుపేట మండలం తిమ్మారాయనపాడు గ్రామం ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాలలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ.. గుంటూరు జిల్లా నుండి పదిమందిగా వచ్చి రెండువేల ఎకరాల భూమిలో సేద్యం చేసుకున్నారాన్నారు.ఈ ప్రాంతాల నుండి ప్రపంచంలోని అనేక దేశాలలో పాస్టర్లుగా మత బోధకులుగా, ఉద్యోగులుగా, ప్రజాప్రతినిధులుగా ఎదిగారని కొనియాడారు. ఏసుప్రభు దీవెనలతో ఈ ప్రాంతంలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని పేర్కొన్నారు. గత 40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో తనకు చేదోడు వాదోడుగా సహకరించారని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ గ్రామం తో పాటు ఈ ప్రాంత ప్రజలకు సాధ్యమైన మేరకు సేవలందిస్తానని అన్నారు. అనంతరం మత బోధకుల చే ఆశీర్వాదం పొందారు. అంతే కాకుండా గ్రామ పెద్దలు ఏర్పాటు చేసిన స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన క్రీడోత్సవాలలో ప్రతిభను చాటిన క్రీడాకారులకు, బహుమతుల ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ నాయకులు,మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్,మండల నాయకులు,తిమ్మరాయని పహేడ్ గ్రామ పెద్దలు,మత బోధకులు,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్ణచందర్ సేవలు మరువలేనివి





- ఎమ్మెల్యే మురళి నాయక్

**తొలి అక్షరం/నెల్లికుదురు,మే17:** నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన మండల కిషన్ సెల్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు సాలుగు పూర్ణచందర్ సేవలు మరువలేని వని ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ కొనియాడాడు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన పూర్ణచందర్ గుండెపోటుతో అకాల మరణం చెందడంతో పార్థివదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కోసం వారు కష్టపడిన తీరు వారి సేవలను ఎప్పటికీ మరువలేనివని అన్నారు. అలాగే వాళ్ళ ఆశయాలను మరువ బోమని వారి పార్థివదేహంపై కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించారు. కాంగ్రెస్స్ పార్టీ కుటుంబానికి అండదండగా ఉంటుందని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,మాజీ జడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు,బ్లాక్ కాంగ్రెస్స్ మాజీ జిల్లా అద్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్,జిల్లా బిసి సెల్ నేత వరిపెల్లి పూర్ణచందర్,గ్రామ శాఖ అద్యక్షులు రత్నపురం యాకయ్య,నాయకులు గోగుల మల్లయ్య, వరిపెల్లి ఉప్పలయ్య,మంగి మల్లయ్య,నెలకుర్తి వెంకటరెడ్డి, పులి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పీటీసీ మెడిశెట్టి రాములు



**తొలి అక్షరం/పర్వతగిరి,మే17:** పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలోని చిరుత నాగరాజు మృతిచెందగా పదవరోజు మృతుడు చిరుత నాగరాజు ఫొటోకు పూలతో నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులని పరామర్శించి,ధైర్యం చెప్పి తన ప్రగాఢ సానుభూతిని మాజీ జడ్పీటీసీ మెడిశెట్టి రాములు వ్యక్తం చేశారు. ఆయనతో పాటు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు వైస్ ఎంపీపీ,ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, చిన్నపాక శ్రీనివాస్ కల్లెడ మాజీ సర్పంచ్,ఎర్పుల శ్రీనివాస్ సోమారం మాజీ సర్పంచ్,కరిమిళ్ల దుర్గారావు, కాంటెం ఏకాంతం బిఆర్ఎస్ మండల నాయకులు, బోట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గుజ్జుల ప్రేమెందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలుపించుకోవాలి

- రాణా ప్రతాప్ రెడ్డి



**తొలి అక్షరం/చెన్నారావుపేట(నర్సంపేట),మే17:** వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎన్నికల భాగంగా నర్సంపేట నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశానికి వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా వరంగల్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి కామారెడ్డి శాసనసభ్యులు శ్రీ కాటిపల్లీ వెంకటరమణారెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణా రెడ్డి,గంట రవి కుమార్,రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... పట్టభద్రుల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు రెట్టింపు ఉత్సహం తో పని చేయ్యాలన్నారు.మేధావులు,విద్యావేత్తలు అందర బిజెపి కి ఓటు వెయ్యడానికి సిద్దంగా ఉన్నారని ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేసి, బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓట్లు పడేలా ప్రతి ఒక్కరు పనిచేసి,గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ మోహన్ రెడ్డి విష్ణు వర్ధన్ రెడ్డి పార్లమెంట్ కోకన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి పుల్లారావు,ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహులు మరియు నియోజకవర్గ మండలాల ఇన్చార్జిలు,అధ్యక్షులు,బిజెపి ముఖ్య నాయకులు,బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన సుందరయ్య వర్ధంతి నిర్వహించాలి


- సీపీఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న



**తొలి అక్షరం/పినపాక,మే17:** రేపు సుందరయ్య వర్ధంతి ని గ్రామ గ్రామాన నిర్వహించాలని సీపీఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న కోరారు.శుక్రవారం పినపాక మండలం సిపిఎం కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతూ సుందరయ్య వర్ధంతి సభలను పినపాక మండల వ్యాప్తంగా నిర్వహించాలని కోరారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శిలు, పార్టీ సభ్యులు, ప్రజాసంఘాల బాధ్యులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం కోరారు. సుందరయ్య చేసిన త్యాగాలను వివరించి కార్యకర్తల్లో, ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకురానున్నట్లు చెప్పారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు చేపట్టాలని కోరారు. నిత్యం ప్రజలతో మమేకమై పార్టీ విధానాలను వారిలోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతంకు పాటుపడాలని కోరారు.

# అక్రమగా నల్లరాగడని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేసిన అఖిలభారత్ కిషన్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఎం.డి ఇస్మాయిల్



**తొలి అక్షరం/పర్వతగిరి,మే17:** పర్వతగిరి మండలంలో కొన్ని చెరువుల నుండి నల్లరాగడని ఇటుక బడిలోకి తరలిస్తూ ఇటుక పట్టి యజమానిలో వాళ్ళ అవసరానికి వాడుకుంటూ ఈనెల రాగడిని గత వారం రోజుల నుండి తరలించడం జరుగుతున్నది. ఈ నల్ల రాగడ తీయడం వల్ల చెరువులో అనేక పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ఎండాకాలంలో పశువులు నీళ్ళకి వెళ్ళినప్పుడు ఆ గుంటలో పడి ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది. ప్రమాదాలు జరుగుతున్నాయి కూడా ఈ నల్ల రాగడ తీయడం వలన ఆ చెరువు కిందన్న వ్యవసాయ భూములకు వ్యవసాయానికి సంబంధించిన బావిలలో భూగర్భ జలాలు రాకుంట పోతాయి దీనివలన రైతాంగం నష్టపోయే అవకాశం ఉన్నది.అందువలన ఈ నెల రాగడని తరలించవద్దని గతంలో కూడా వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.రాను రాను ఈ నెల రాగడ తరలించడంలో అనేక చర్యలు ఖాళీ అయిపోయి గ్రామాల్లో తాగడానికి నీరు కూడా దొరకలేక పోతుంది. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం చెరువు తీసుకొని చెరువు మట్టిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం అధికారుల మీద ఉన్నది.ఈ నల్ల రాగడని ఎక్కడైతే కుప్పలు కుప్పలు పోసిల్లో ఆ నల్ల రాగడని వెనువెంటనే రైతుల వ్యవసాయ భూముల్లోకి తోలించే విధంగా అధికారులు పనిచేయాలి.లేనిపక్షంలో రైతులందరి సమీకరించి రైతుల వ్యవసాయ భూముల్లోకి రైతు సంఘం ముందుండి ఆ మట్టి తోలిస్తాం.ఈ ఉద్యమానికి ప్రభుత్వ అధికారుల బాధ్యత వహించాలి. ఈ కార్యక్రమంలో గోనే రామచందర్,రౌతు శ్రీనివాస్,జై అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం



**తొలి అక్షరం/నర్సింహులపేట,మే17:** మండలంలోని పెద్దనాగరం స్టేజ్ గ్రామంలో శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 331వ ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, పెద్దనాగారం స్టేజ్ మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి పద్మ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గణపతి పూజ, పుణ్యాహవాచనం, వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి పూజా, హెూమం, ధూప దీప నైవేద్యములు భక్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మద్దూరి బిక్షం, దేవాలయ కమిటీ సభ్యులు అసనాబాద్ రమేష్, బొబ్బ లింగారెడ్డి, రాజు, ఆలయ ప్రధాన అర్చకులు వినయ్ కుమార్, గోవర్ధన చారి, వీరాచారి, వెంకన్న, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ తర్వాత బెస్ట్ నర్సింగ్ కోర్సులు

## ఇవే.. భారీ ప్యాకేజీతో విదేశాల్లో ఫుల్ జాబ్స్!

ఇంటర్మీడియట్ లేదా 12వ తరగతి తర్వాత ఏ కెరీర్ ఎంచుకోవాలో నిర్ణయించుకోలేకపోతున్నారా? అటువంటి వారికి బెస్ట్ ఆప్షన్ నర్సింగ్. నిజానికి, ఇంటర్ తర్వాత ఎన్నో కోర్సులు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో నర్సింగ్ ఫీల్డ్ ఒకటి. ఇది వైద్య రంగానికి సంబంధించిన వృత్తి. నర్సింగ్ ఫీల్డ్ నేటి కాలంతో పాటు వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రస్తుతం నర్సింగ్ ప్రొఫెనల్స్‌కు స్వదేశంతోపాటు, విదేశాలలోనూ మరింత డిమాండ్..: ఇంటర్మీడియట్ లేదా 12వ తరగతి తర్వాత ఏ కెరీర్ ఎంచుకోవాలో నిర్ణయించుకోలేకపోతున్నారా? అటువంటి వారికి బెస్ట్ ఆప్షన్ నర్సింగ్. నిజానికి, ఇంటర్ తర్వాత ఎన్నో కోర్సులు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో నర్సింగ్ ఫీల్డ్ ఒకటి. ఇది వైద్య రంగానికి సంబంధించిన వృత్తి. నర్సింగ్ ఫీల్డ్ నేటి కాలంతో పాటు వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రస్తుతం నర్సింగ్ ప్రొఫెనల్స్‌కు స్వదేశంతోపాటు, విదేశాలలోనూ మరింత డిమాండ్ ఉంది. మీరూ 12వ తరగతి తర్వాత నర్సింగ్ కోర్సు ఎంచుకుంటే ప్రైవేట్, ప్రభుత్వ రంగాలలో ఎన్నో రకాలుగా ఉపాధి పొందొచ్చు. అయితే నర్సింగ్‌ను వృత్తిగా ఎంచుకునే వారు ప్రస్తుతం నర్సింగ్ రంగంలో అందుబాటులో ఉన్న కోర్సులు పూర్తి చేస్తేనే మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. తద్వారా బంగారు భవిష్యత్తును నిర్మించుకోవచ్చు. నర్సింగ్ ఫీల్డ్ కెరీర్‌గా ఎంచుకుంటే, మీరు తప్పనిసరిగా అందులోని కోర్సుల వివరాలు తెలుసుకోవల్సి ఉంటుంది. అండర్ గ్రాడ్యుయేట్, డిప్లొమా, సర్టిఫికేట్‌తో పాటు పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ కోర్సులు కూడా ఈ రంగంలో అందుబాటులో ఉన్నాయి. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశం పొందడానికి, సైన్స్ సబ్జెక్టులతో 12వ తరగతి ఉత్తీర్ణులై ఉండటం తప్పనిసరి. అనంతరం ఉన్నత విద్య కోసం పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సు కూడా చేయవచ్చు.


# కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ దే

- బీఆర్ఎస్ ప్రభుత్వం కొలువులిస్తే.. తామే ఇచ్చామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పాలకులు
- మాయ మాటలు చెప్పే వారికి బుద్ధి చెప్పండి - ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి మద్దతు గా నిలబడండి
- యువ నాయకుడు రాకేష్ రెడ్డి ని శాసన మండలికి పంపిద్దాం - బిఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్

**తొలి అక్షరం/పినపాక,మే17 :** త్వరలో జరగనున్న ఎమ్మెల్సి ఎన్నికల్లో వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ని పట్టాభద్రుడు భారీ మెజార్టీతో గెలిపించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్ కోరారు. ఎన్నో ఏళ్లుగా గత పాలకుల చేతిలో నిర్లక్ష్యానికి గురైన వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ విద్యాసంస్థల్లో పనిచేసిన సుమారు 11 వేల కాంట్రాక్టు ఉద్యోగస్తులను మాజీ సీఎం కేసీఆర్ పర్మినెంట్ చేయడం జరిగిందన్నారు. అలాగే 40 వేల మంది ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన ఘనత కెసిఆర్ కి దక్కుతుందన్నారు. ఈ అంశాలను విద్యావంతులు పరిగణలోకి తీసుకొని కెసిఆర్ కి మద్దతు తెలపాలని కోరారు. వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ప్రతిష్టాత్మక బిట్స్ పిలాని లో ఉన్నత విద్యను పూర్తి చేయడమే కాకుండా గూగుల్ లాంటి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కంపెనీల్లో ఉద్యోగం చేసిన అనుభవం ఉందన్నారు. అలాంటి యువ నాయకున్ని ఎన్నుకుంటే మూడు జిల్లాల పరిధిలోని యువకులకు ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాల కల్పనకు కృషి చేయడంతో పాటు, ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుక అవతారని కోలేటి అన్నారు. పట్టభద్రులు రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.



# చార్‌ధామ్ భక్తులకు అలెర్ట్.. ఇకపై ఆలయాల 50 మీటర్ల పరిధిలో వీడియోలు, రీల్స్‌పై నిషేధం



**ఉత్తరాఖండ్ :** ప్రభుత్వం రిలీజ్ చేసిన మార్గదర్శకాల ప్రకారం యాత్రికులు ఇకపై గంగోత్రి , యమునోత్రి , కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయ ప్రాంగణంలోని 50 మీటర్ల పరిధిలో వీడియోలను చిత్రీకరించడం లేదా రీల్స్ తీయడంపై నిషేధం విధించింది. దైవ దర్శనం కోసం చేసే ఈ పవిత్ర తీర్థయాత్రలో ఆధ్యాత్మికత కొరవడుతోందని ఆందోళనలు రేకెత్తుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. చార్‌ధామ్ భక్తులకు అలెర్ట్.. ఇకపై ఆలయాల 50 మీటర్ల పరిధిలో వీడియోలు, రీల్స్‌పై నిషేధం

ఉత్తరాఖండ్‌లోని పవిత్ర చార్ ధామ్ యాత్రలో రోజు రోజుకీ భక్తుల సంఖ్య పెరుగుతోంది. కేధార్ నాథ్, బద్రీనాథ్ ఆలయ తలపులు తెరుచుకున్నాయి. దీంతో భారీగా భక్తులు శివ కేశవులను దర్శించుకోవడానికి పోటెత్తుతున్నారు. అదే సమయంలో ఆలయ ప్రాంగణంలో భక్తులు రీళ్లు చేసి.. ఆ వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. అందువల్ల కొంతమంది భక్తులు యాత్ర, ఆలయ చేసే అనుభూతిని మిస్ అవుతున్నారని గుర్తించిన ఉత్తరాఖండ్ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను ప్రకటించింది. ఉత్తరాఖండ్ ప్రభుత్వం రిలీజ్ చేసిన మార్గదర్శకాల ప్రకారం యాత్రికులు ఇకపై గంగోత్రి , యమునోత్రి , కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయ ప్రాంగణంలోని 50 మీటర్ల పరిధిలో వీడియోలను చిత్రీకరించడం లేదా రీల్స్ తీయడంపై నిషేధం విధించింది. దైవ దర్శనం కోసం చేసే ఈ పవిత్ర తీర్థయాత్రలో ఆధ్యాత్మికత కొరవడుతోందని ఆందోళనలు రేకెత్తుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఆధ్యాత్మిక ప్రదేశంలో మనసు ప్రశాంతంగా ఉండడం కోసం వెళ్తే.. అక్కడ వీడియో షూటింగ్ కోసం భారీ సంఖ్యలో భక్తులు గుమిగూడడం, బిగ్గరగా సంగీతం ప్లే చేయడం వంటి కార్యకలాపాలతో పుణ్యక్షేత్రాల ప్రశాంతతకు భంగం కలుగుతోందని.. ఇతర భక్తులకు అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయని పేర్కొంది. చార్ ధామ్ దేవాలయాలలో వీడియోలు, రీల్స్ నిషేధించినట్లు ఉత్తరాఖండ్ ప్రధాన కార్యదర్శి, రాధా రాటూరి స్పష్టం చేశారు. దేవాలయాల పవిత్రతను కాపాడటంతో పాటు, యాత్రికులందరికీ సౌకర్యాన్ని కల్పించడమే లక్ష్యమని ఉద్ఘాటించారు. ఈ రోజు డెహ్రాడూన్‌లో ముఖ్యమంత్రి చార్ ధామ్ ఏర్పాట్లపై వివరణాత్మక సమీక్ష నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని 50 మీటర్ల పరిధిలో ఎవరూ వీడియోలు చిత్రీకరించవద్దని, రీళ్లు చేయవద్దని ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. భక్తుల మతపరమైన మనోభావాలను దెబ్బతీసేలా ఉండే చర్యలు నిరసించదగ్గవని స్పష్టం చేశారు.

**కేదార్‌నాథ్ చేరుకున్న లక్ష మందికి పైగా భక్తులు**

మే 31 వరకు వీఐపీ దర్శనంపై నిషేధం పొడిగింపుతో పాటు నిబంధనలలో ఇతర మార్పులు ఉన్నాయి. భక్తులందరూ సులభంగా చార్ ధామ్‌లను సందర్శించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. నివేదికల ప్రకారం చార్ ధామ్ యాత్ర కోసం దేశ విదేశాల నుంచి 26 లక్షల మంది భక్తులు నమోదు చేసుకున్నారు. వాస్తవానికి, మే 10న ధామ్ తలుపులు తెరిచినప్పటి నుండి లక్ష మందికి పైగా భక్తులు కేదార్‌నాథ్ చేరుకున్నారు. హిమాలయాల్లో హిందువుల పుణ్యక్షేత్రమైన చార్‌ధామ్ యాత్ర ఏడాదికి ఒకసారి సాగుతుంది. ఇది ఉత్తరాఖండ్‌లోని నాలుగు పవిత్ర ధామ్‌లైన యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్‌లకు లక్షలాది భక్తులు ఈ యాత్రను చేస్తారు. యమునోత్రి నుంచి ప్రారంభించి గంగోత్రి, కేదార్‌నాథ్, చివరకు బద్రీనాథ్ వరకు సాగే తీర్థయాత్ర సవ్యదిశలో పూర్తవుతుందని నమ్ముతారు. యాత్రికులు హెలికాప్టర్ సేవలు అందుబాటులో ఉన్నందున రోడ్డు మార్గం లేదా విమానం ద్వారా ప్రయాణం చేయవచ్చు. మొత్తం నాలుగు ధామ్‌లు చేయలేని కొంతమంది యాత్రికులు బద్రీనాథ్, కేదార్‌నాథ్‌లను మాత్రమే సందర్శించి దో ధామ్ తీర్థయాత్ర కూడా చేయవచ్చు.

# ఆయుష్షుతో పాటు ఆరోగ్యం.. డబ్బు ఖర్చులేని సింపుల్ హెల్త్ సీక్రెట్స్!!

**చాలామంది తాము ఆరోగ్యంగా ఉండటం లేదని బాధపడుతుంటారు. ఏం చేసినా ఆరోగ్యం రావడంలేదని మదన పడుతుంటారు. మరికొందరు వయసు పెరుగుతున్న కొద్దీ ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతూ ఉంటారు. బాధలు, ఆలోచనలు, ఆందోళనలు పక్కన పెట్టి ప్రతీ ఒక్కరూ చెయ్యాల్సిన చిన్న చిన్న పనులు ఉన్నాయి. అవి డబ్బుతో కూడుకున్న పనులు కూడా కాదు. ఇక వాటిని అనుసరిస్తే కచ్చితంగా ఆరోగ్యం మీ సొంతం అయ్యి తీరుతుంది. ఇక ఆయుష్షు తో పాటు ఆరోగ్యం కోసం ఆలోచించే వారి కోసం సింపుల్ చిట్కాలను ఇక్కడ మీకందిస్తున్నాం. ఈ మూడే యువతలో అనారోగ్యాలకు కారణం ఒక వ్యక్తి ఆరోగ్యం కానీ ఆయుష్షు కానీ వారి జీవన విధానం పై ఆధారపడి ఉంటుంది. మనం తీసుకునే ఆహారం, మన లైఫ్ స్టైల్ , శారీరక శ్రమ, మానసిక ఒత్తిడిని బ్యాలెన్స్ చేసుకోవడం వంటి అంశాలపై మన ఆరోగ్యంతో పాటు మన ఆయుష్షు కూడా ఆధారపడి ఉంటుంది. ప్రస్తుత సమాజంలో పరుగుల ప్రపంచంలో ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టకుండా పరుగులు పెడుతున్న యువత, సమయానికి నిద్ర పోరు. సమయం ప్రకారం భోజనం చెయ్యరు. శరీరానికి చేటు చేసే జంక్ ఫుడ్స్ తినటానికి అలవాటు పడుతున్నారు.**






శారీరక శ్రమ అసలే లేదు. తీరా అనారోగ్యాల బారిన పడిన తర్వాత ఆరోగ్యం కోసం వెంపర్లాడుతున్నారు.

ఈ మూడు పనులు క్రమపద్ధతిలో చేస్తే ఆరోగ్యం, ఆయుష్షు ఇక ఆ పరిస్థితి రాకుండా ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా పాటించవలసిన చిన్న చిన్న నియమాలు ఉన్నాయి. ఆ నియమాలలో మొదటిది వ్యాయామం చేయటం. రెండవది సరైన ఆహారం. మూడవది కంటి నిండా నిద్ర. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా శరీరాన్ని దృఢంగా ఉంచుకోవడమే కాకుండా, మానసికంగానూ దృఢత్వం లభిస్తుంది. మనిషి ఆరోగ్యంగా ఉండటానికి వ్యాయామం ఎంతగానో దోహదం చేస్తుంది. ఒత్తిడిని తగ్గించడానికి వ్యాయామం ఎంతగానో ఉపయోగపడుతుంది. కాబట్టి ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు తమ జీవితంలో వ్యాయామం చేయడాన్ని ఒక భాగం చేసుకోవాలి. ఈజీగా బరువును తగ్గించే నాలుగు వంటింటి పదార్థాలు ఇవే!! నిద్ర, ఆహారం విషయంలో గుర్తు పెట్టుకోవాల్సిన అంశాలివే సరైన సమయానికి నిద్రపోవడం, అనవసరమైన ఆందోళనలు మనసుకు తీసుకోకుండా ఉండడం, ప్రశాంతంగా జీవించడానికి ప్రాధాన్యతనివ్వడం, ఉదయాన్నే సూర్యోదయాన వాకింగ్ చేయడం వంటి లక్షణాలు మనిషి ఆయుర్దాయాన్ని, ఆరోగ్యాన్ని పెంచుతాయి. రోజూ కనీసం 8 గంటలైనా నిద్రపోవాలి. నిద్ర మనిషికి లేచిన తరువాత పని చేసే శక్తిని, ఉత్సాహాన్ని ఇస్తుంది. ఇక ఆహారం విషయంలో జాగ్రత్త వహించాలి. తాము ఏం ఆహారం తీసుకుంటున్నాం? ఏ సమయానికి భోజనం చేస్తున్నాం? తాము తినే ఆహారంలో పోషకాలు ఎన్ని ? వంటి వివరాలను గుర్తించి తదనుగుణంగా ఆహారం తీసుకోవాలి. బయట జంక్ ఫుడ్స్ కు గుడ్ బై చెప్పాలి.రూ. 8 కోట్ల విలువైన ఫ్లాట్ కొనుగోలు చేసిన సమంత.. ఎక్కడంటే..! జీవనశైలి మార్పులతో మంచి ఆరోగ్యం... ఆపై మంచి ఆయుష్షు వ్యాయామం, ఆహారం, నిద్ర మూడు విషయాల్లో జాగ్రత్తలు తీసుకుని జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చు అని వైద్య నిపుణులు పదే పదే చెబుతున్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేసుకుంటే రోగాల బారి నుండి బయటపడతారు. అంతేకాదు అనారోగ్యాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉన్నవారి ఆయుష్షు కూడా పెరుగుతుంది. అందుకే ఆయుష్షు, ఆరోగ్యం రెండూ కావాలంటే ఈ జీవన విధానం అలవాటు చేసుకోండి.

## పది సంవత్సరాల అధికారంలో ఉండి రైతులకు బిఆర్ ఎస్ పార్టీ చేసింది ఏమీ లేదు

- మండల అధ్యక్షులు రమేష్, ఎంపిటిసి అనురాధ



**తొలి అక్షరం/నరసింహులపేట,మే17:** రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదు. అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ స్థానిక ఎంపీటీసీ అనురాధ అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు రైతులకు రుణమాఫీ లక్ష రూపాయలు చేస్తానని చేయకపోవడం, చాలాసార్లు వర్షాలతో రైతులు పంట నష్టం పోయినప్పుడు ఒక పైసా ఇవ్వని మీరు , కేంద్రంలో బిజెపి రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తెచ్చినప్పుడు దానికి మద్దతు పలికిన మీరా ఈరోజు రైతుల గురించి మాట్లాడేది, మీరు అధికారంలో ఉన్నప్పుడు దొడ్డు రకం వరిని పండించవద్దని బలవంతంగా రైతులను వ్యవసాయ శాఖతో చెప్పించి వ్యాపారస్తులను దొడ్డు రకం వరి ధాన్యం విత్తనాలు అమ్మితే కేసులు పెడతామని బెదిరించింది నిజం కాదా, అప్పుడు రైతులు దొడ్డు రకం ధాన్యం అయితే దిగుబడి ఎక్కువ వస్తుంది సన్న రకం రాదు అని చెప్పిన ఆనాడు మీకు రైతుల బాగోగులు గుర్తుకు రాలేదా, ఈరోజు సన్నధాన్యానికి దొడ్డు రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వాలని మాట్లాడడం రైతులకు రుణమాఫీ చేయాలని మాట్లాడడం విడ్డూరంగా ఉంది.

మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేసి తీరుతానని చెప్పడం మీకు తెలియదా ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలను నెరవేర్చి పార్లమెంటు ఎన్నికలలో ప్రజల ముందుకు వెళ్లి చెప్పడం జరిగింది. దానికి ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడి మరి అధిక ఎంపీ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని తెలిసి బిఆర్ఎస్ నాయకులు ఏమి చేయాలో తెలియక కొత్తగా రైతుల కోసం అని మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనం. మీరు నిరసన చేసినా చేయకపోయినా ఇది రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేర్చి రైతుల వెన్నంటి ఉండి వారి కష్టసుఖాలలో పాలు పంచుకొని రైతుల యొక్క సమస్యలన్నిటిని తీర్చే బాధ్యత తీసుకుంటుంది. 10 సంవత్సరాల వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుంది ప్రజా పాలన రైతు పక్షపాతిగా పరిపాలన చేస్తుందని తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే తగిన బుద్ధి ప్రజలు చెప్తారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని తెలియజేస్తున్నాం.

## అధికారులు బాధ్యతగా పని చేయాలి

- పాపన్నపేట ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి




**తొలి అక్షరం/పాపన్నపేట,మే17 :** రైతులు శ్రమించి పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయడంలో జాప్యం జరుగుతుందని ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు వడ్ల కుబేరుడు పేర్కొన్నారు. శుక్రవారం పాపన్నపేట మండల కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పాపన్నపేట వ్యవసాయ అధికారి నాగం కృష్ణ మాట్లాడుతూ..నేను పాపన్నపేటకి ఇంచార్జ్ గా వున్నాను.ప్రతి ఒక్కరికి ఫోన్ లో అందుబాటులో ఉంటూ మాట్లాడుతున్నానని అన్నారు.ఇక్కడి సమస్యలను ఉన్నతాధికాలకు తెలియజేస్తున్నానని అన్నారు.ఆనంతరం ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ..పెద్ద మండలం కాబట్టి రైతుల కోసం అధికారులు బాధ్యతగా పనిచేయాలని చెప్పారు.విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ముందస్తు జాగ్రత్తతో సమస్యలు రాకుండా సమన్వయంతో శాఖ పరమైన పనులు చేయాలని సూచించారు.ఎక్సైజ్,పలు శాఖల అధికారులు గైర్హాజరయ్యారు.ఇందులో భాగంగా వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి,ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం,కోఆప్షన్ గౌస్,ఎంపీటీసీ సభ్యులు అకుల శ్రీనివాస్,రమేష్ గౌడ్,మౌనిక రాజు, విద్యాధికారి నీలకంఠం,వైద్యాధికారి హరిప్రసాద్,నాయిమ్,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో జరగబోయే ఉమ్మడి నల్లగొండ వరంగల్ ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్



**తొలి అక్షరం తెలంగాణ రాష్ట్ర బ్యూరో (సాంబ)మే17 :** త్వరలో జరగబోయే ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు కోరారు. కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి,పాలకుర్తి ఎమ్మెల్యే మావిడాల యశస్విని రెడ్డిల ఆదేశాల మేరకు శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కెసిఆర్ వరి వేస్తే ఉరి అని మాట్లాడారని, ఆనాడు రైతులు వరి పంట పండిస్తే పట్టించుకోని బిఆర్ఎస్ నాయకులు నేడు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే రైతులు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతారన్నారు.ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ అవుతుందన్నారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వం పై చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మొద్దన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి,1వ వార్డు కౌన్సిలర్ భూసాని రాము, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, కాంగ్రెస్ నాయకులు కందాడి అచ్చిరెడ్డి,నల్లమాస సమ్మయ్య, ధరావత్ సోమన్న,నల్లపు రాజు, దీకొండ మధు,సురేందర్,అరవింద్, రాంబాబు,మహబూబ్ రెడ్డి,జలగం వెంకన్న, కుమార్ యాదవ్, చంటి,వెలుగు మహేశ్వరి,తాటికాయలు రాణి, జాటోత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడిటోరియల్

# ఉక్రెయిన్‌పై మరో పెద్ద దాడి!




నాటో కూటమి కుట్రలో భాగస్వామిగా మారి తన ఉనికికి ముప్పు తలపెట్టిన ఉక్రెయిన్‌పై రష్యా ప్రారంభించిన సైనిక చర్య గురువారం నాడు 813వ రోజులోకి ప్రవేశించింది. ఒక వైపు అనేక ప్రాంతాల నుంచి జెలెన్‌స్కీ సేనలు ప్రాణాల రక్షణకు వెనక్కు తగ్గుతుండగా రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున దాడి చేసేందుకు పుతిన్ సైన్యం సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలు. దిగజారుతున్న మిలిటరీ మనోధైర్యాన్ని నిలబెట్టేందుకు అమెరికా పెద్ద ఎత్తున ఆయుధ, ధనసాయం చేసేందుకు పూనుకుంది. మరోవైపున వచ్చే నెలలో ఉక్రెయిన్ వైఖరికి అనుగుణంగా స్విట్జర్లాండ్‌లో తలపెట్టిన శాంతి సదస్సుకు తమ ప్రతినిధులను పంపుతున్నట్లు ఇప్పటి వరకు 50 దేశాల నుంచి వర్తమానం అందినట్లు ఆ దేశ అధ్యక్షురాలు వియోలా వెల్లడించారు. ఈ సమావేశానికి రష్యాను ఆహ్వానించలేదన్నారు. రష్యా దాడులు తీవ్రం కానున్న పూర్వ రంగంలో తలపెట్టిన విదేశీ పర్యటనలన్నింటినీ వాయిదా వేసుకున్నట్లు జెలెన్‌స్కీ ప్రకటించాడు. గత నెలలో మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన తరువాత తొలిసారిగా సీ జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు రెండు రోజుల పర్యటనకు వ్లదిమిర్ పుతిన్ చైనా వెళ్లాడు.1949లో కమ్యూనిస్టు చైనా ఆవిర్భావాన్ని సోవియట్ యూనియన్ గుర్తించి 75 సంవత్సరాలు గడచిన సందర్భంగా బీజింగ్‌లో గురువారం నాడు ఏర్పాటు చేసిన ఒక ఒక ఉత్సవ కార్యక్రమంలో సీ జిన్‌పింగ్-పుతిన్ పాల్గొన్నారు. ఈ పర్యటనలో పశ్చిమ దేశాలు విధించిన మరిన్ని ఆంక్షలు, మిలిటరీకి అవసరమైన ఆయుధాలు, ఇతర సామగ్రి, ప్రపంచ రాజకీయాల గురించి సీ జిన్‌పింగ్‌తో చర్చలు జరిపే అవకాశం ఉంది. తాము సరఫరా చేసే పేట్రియాట్ గగనతల రక్షణ వ్యవస్థలతో సహా ఆయుధాలను ఆత్మ రక్షణకు తప్ప రష్యా భూభాగంపై దాడులు జరపటానికి వినియోగించరాదని తాము కోరుతున్నామని, అయితే ఉక్రెయిన్ ఏం చేసేదీ తెలియదన్నట్లుగా అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ చెప్పాడు. పశ్చిమ దేశాలు ఎలాంటి ప్రచారం చేసినా, ఎన్ని ఆయుధాలు ఇచ్చినా చొచ్చుకు వస్తున్న పుతిన్ సేనలను నివారించటంలో విఫలం కావటమే గాక అనేక ప్రాంతాల నుంచి ఉక్రెయిన్ మిలిటరీ వెనక్కు తగ్గుతున్నది. ఉక్రెయిన్ ఆక్రమణ కంటే దాన్ని ఆర్థికంగా నిర్వీర్యం చేసే ఎత్తుగడలతో రష్యా ముందుకు పోతున్నది. రెండవ పెద్ద పట్టణమైన ఖార్‌కివ్‌ను పట్టుకోవటం రష్యా లక్ష్యం కాదని, దాన్ని నాశనం చేసేందుకు అవసరమైన బాంబు దాడులు జరపవచ్చని, వాటిని అడ్డుకొనేందుకు తమ వద్ద అవసరమైన గగనతల రక్షణ వ్యవస్థలు లేవని ఉక్రెయిన్ అధికారులు చెబుతున్నారు. ఆ పట్టణ పరిసరాలపై పుతిన్ మిలిటరీ కేంద్రీకరించటంతో ఇప్పటికే కొన్ని చోట్ల నుంచి జెలెన్‌స్కీ సేనలు వెనక్కు తగ్గాయి. మరోవైపు రిజర్వు దళాలతో సహా మిలిటరీని ఆ నగరం వెలుపల కేంద్రీకరిస్తున్నట్లు వార్తలు. రష్యా సరిహద్దుల నుంచి ఈ ప్రాంతం కేవలం 40 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. అమెరికా ఇచ్చిన ఆయుధాలను రష్యాపై దాడులకు వినియోగిస్తే పరిణామాలు మరో రూపం తీసుకుంటాయి. తనపై అమెరికా జరిపిన ప్రత్యక్ష దాడిగానే రష్యా పరగణిస్తుంది. అలాంటి పరిస్థితిని ఎన్నికలకు ముందు జో బైడెన్ కోరుకోవటం లేదు. ఖార్‌కివ్ ప్రాంతంలో రష్యా పైచేయి సాధిస్తే గనుక అది ప్రమాద ఘంటిక అవుతుందని బ్రిటన్ రక్షణ మంత్రి గ్రాంట్ షాప్స్ వ్యాఖ్యానించటమే కాదు, అప్పుడప్పుడూ మద్దతు ఇవ్వటమేగాక అన్ని సమయాల్లో ఉక్రెయిన్‌కు మద్దతు ఇవ్వాలని అన్నాడు. అమెరికా ప్రకటించిన 60 బిలియన్ డాలర్ల సాయం చాలా ఆలశ్యమైందని కూడా అన్నాడు.ఉక్రెయిన్ సంక్షోభంలో చైనా తటస్థంగా ఉంది. సైనిక చర్యను ఖండింలేదు. నేరుగా రష్యాకు ఆయుధాలను అందించటంలేదు గానీ తయారీకి అవసరమైన సాయం చేస్తున్నట్లు పశ్చిమ దేశాలు ఆరోపిస్తున్నాయి. సమస్య పరిష్కారానికి చైనా ప్రతిపాదించిన శాంతి పథకం గురించి చర్చించటానికి తాము సిద్ధంగా ఉన్నట్లు పుతిన్ మరోసారి స్పష్టం చేశాడు. తమ సమస్య గురించి చైనా నాయకత్వం అర్ధం చేసుకున్నదని అన్నాడు. మిలిటరీ చర్యకు ముందు రెండు దేశాలూ ఎలాంటి పరిమితులు లేని భాగస్వాములుగా ప్రకటించుకున్న సంగతి తెలిసిందే. తాజా పర్యటనలో ఇది మరింత విస్తరించనుందని నూతన మార్గాలకు బాట వేస్తుందని రష్యా ఒక ప్రకటనలో తెలిపింది. నివురు గప్పిన నిప్పులా ఉన్న పరిస్థితిలో ఎవరి ఎత్తుగడలతో వారు ముందుకు పోతున్న పూర్వ రంగంలో రానున్న రోజుల్లో ఉక్రెయిన్ సంక్షోభం ఏ మలుపు తిరిగేదీ అనూహ్యామే.

# 'సెకి'తో పిపిఎలకు ఎపిఇఆర్‌సి ఆమోదం




అదానీ గ్రూపుకు చెందిన రాజస్థాన్ లోని ప్రాజెక్టుల నుండి 'సోలార్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' (సెకి) ద్వారా 7000 మెగా వాట్ల (ఏడాదికి 17,000 మిలియన్ యూనిట్లకు మించకుండా) సౌర విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ కంపెనీలు చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలకు రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ (ఎపిఇఆర్‌సి) ఆమోదం పొందేవరకు జరిగిన వ్యవహారం ఆద్యంతం వివాదాస్పదంగా నడిచింది. ఎపిఇఆర్‌సి నియంత్రణా ప్రక్రియలో పాటించాల్సిన ప్రాథమిక సూత్రాలైన పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజల భాగస్వామ్యాలకు తిలోదకాలిచ్చే వ్యవహారంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆశ్రిత పెట్టుబడిదారీ విధానానికి మార్గాన్ని సుగమం చేసే వ్యవహారంగా మారింది. సమగ్ర పరిశీలన లేకుండా, బహిరంగ విచారణలు జరపకుండా ఈ ఏర్పాటు వల్ల డిస్కాంల, వినియోగదారుల ప్రయోజనాలకు కలిగే హానిని పరిగణించకుండా, ప్రజా ప్రయోజనం పరిరక్షించాలని కోరుకునేవారు చేసిన వివరమైన నివేదనలను పట్టించుకోకుండా, ప్రభుత్వాల నిర్ణయాలకు ఏకపక్షంగా ఆమోద ముద్ర వేసింది.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు డిస్కాంలు చేసిన ప్రతిపాదనలపై ఎటువంటి విచారణ, బహిరంగ విచారణ జరపకుండా, 'సెకి', రాష్ట్ర ప్రభుత్వంతో త్రైపాక్షిక ఒప్పందం చేసుకొనేందుకు ఎపిఇఆర్‌సి, 2021 నవంబర్ 11న వివాదాస్పద అనుమతి ఇవ్వటం తీవ్ర విమర్శలకు గురైంది. అదానీ గ్రూపును ఎంపిక చేస్తూ 'సెకి' అనుసరించిన టెండరు ప్రక్రియను, త్రైపాక్షిక ఒప్పందం చేసుకునేందుకు ఎపిఇఆర్‌సి ఇచ్చిన అనుమతి, చార్జీలను నిర్ణయిస్తూ కేంద్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ ( సిఇఆర్‌సి ) ఇచ్చిన ఉత్తర్వును సవాలు చేస్తూ దాఖలైన రెండు పిటిషన్లు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పెండింగులో ఉన్నాయి. త్రైపాక్షిక ఒప్పందం చేసుకునేందుకు ఎపిఇఆర్‌సి ఇచ్చిన అనుమతిని, దానికి సమర్ధనగా చేసిన వాదనలను ప్రశ్నిస్తూ, ఆ ఏర్పాటు వల్ల రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ సంస్థలకు, సిబ్బందికి, వినియోగదారులకు వాటిల్లే నష్టాన్ని వివరిస్తూ, బహిరంగ విచారణలు జరపాలని కోరుతూ 2021 డిసెంబరు 27న 2022-23 సంవత్సరానికి డిస్కాంల వార్షిక ఆదాయ అవసరాలు, చార్జీల ప్రతిపాదనలపై చేసిన నివేదనలలో భాగంగా 16 పేజీల నివేదనలు చేశాము. ఆ సంవత్సరానికి కమిషన్ జారీ చేసిన చార్జీల ఉత్తర్వులో మా నివేదనలను ఏ కమిషన్ పొందుపర్చలేదు. ఆ అంశాలపై నిర్దిష్టంగా తన ప్రతిస్పందనలను తెలపకుండా, త్రైపాక్షిక ఒప్పందం చేసుకునేందుకు అనుమతిస్తూ ఇచ్చిన తన ఉత్తర్వులోని వాదనలనే కమిషన్ పునరుద్ఘాటించింది. ఆ తరువాత రెండేళ్ళలో జరిగిన బహిరంగ విచారణలలో కూడా ఆ అంశాలను లేవనెత్తాము. అయినా, కమిషన్ వాటిని పట్టించుకోలేదు.'సెకి'తో త్రైపాక్షిక ఒప్పందాన్ని 2021 డిసెంబరు 1న చేసుకున్నా, దానికి ఆమోదం తెలపాలని కోరుతూ మూడేళ్ళుగా కమిషన్‌లో పిటిషన్ ఎందుకు దాఖలు చేయలేదని గత జనవరి 29న బహిరంగ విచారణలో మేము ప్రశ్నించిన తరువాత డిస్కాంలు మరుసటి రోజే (కమిషన్ బహిరంగ విచారణలు ఫిబ్రవరి మొదటి తేదీ వరకు వరుసగా నాలుగు రోజుల పాటు కొనసాగుతుండగా) పిటిషన్ దాఖలు చేశాయి. 'సెకి'తో చేసుకున్న ఒప్పందాలకు ఆమోదం తెలపాలని కోరుతూ మూడు డిస్కాంలు, రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విద్యుత్ కొనుగోలు ఒప్పందాలకు, అనుబంధ ఒప్పందానికి అనుమతిస్తూ ఎపిఇఆర్‌సి ఏప్రిల్ 12వ తేదీన క్లుప్తంగా తొమ్మిది పేజీల ఉత్తర్వు ఇచ్చింది. గత ఫిబ్రవరి 21న జరిపిన విచారణలో, "ఈ విద్యుత్‌ను కొనుగోలు చేసేది ప్రభుత్వం గనుక, విద్యుత్ చట్టంలోని సంబంధిత సెక్షన్ ఈ విద్యుత్ కొనుగోలు ఒప్పందాలకు వర్తించక పోవచ్చు" అని అభిప్రాయపడుతూ, ఈ పిటిషన్ చెల్లుబాటు పైనే కమిషన్ సందేహం వెలిబుచ్చింది. ఇటువంటి అంశంపై ఒక పిటిషన్‌లో సిఇఆర్‌సి ఉత్తర్వు ఇచ్చాక, అదే ప్రయోజనం కోసం ప్రస్తుత పిటిషన్ చెల్లుతుందని పిటిషనర్లు చెప్పగలరా అని కమిషన్ ప్రశ్నించింది. పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని కూడా కమిషన్ విచారణ సందర్భంగా డిస్కాంలకు సలహా ఇచ్చింది. వాస్తవానికి, సిఇఆర్‌సి 2022 జూన్ 26న ఇచ్చిన ఉత్తర్వులో పిపిఎలకు అనుమతి అంశాన్ని దాటవేసింది తప్ప ఆమోదం తెలపలేదు. ఎందుకంటే అది సిఇఆర్‌సి పరిధిలో లేదు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలకు ఎపిఇఆర్‌సి ఆమోదం తెలపటం తాను అంతకు ముందు వెలిబుచ్చిన అభిప్రాయాలు న్యాయపరంగా చెల్లేవి కాదని కమిషనే అంగీకరించినట్లు స్పష్టం చేస్తున్నది. డిస్కాంల పిటిషన్లను, సంబంధిత పత్రాలను కమిషన్ వెబ్‌సైట్లో పెట్టకుండా, బహిరంగ విచారణ జరపకుండా, కమిషన్ ఆ పిటిషన్‌ను విచారణకు చేపట్టిన తీరుపై కొన్ని పత్రికలలో గత ఫిబ్రవరి 23న వచ్చిన విమర్శలపై కమిషన్ విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో దీనిపై బహిరంగ విచారణ జరపాల్సిన అవసరం లేదనే అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. ఫిబ్రవరి 21న జరిపిన విచారణ అంశాలను కమిషన్ వెబ్‌సైట్లో ఉంచినా, కమిషన్ ప్రకటన పత్రికలలో వార్తగా వచ్చినా, ఏప్రిల్ 12న జరిగిన తుది విచారణలో ఏ అభ్యంతరదారు కమిషన్ ముందు హాజరు కాలేదని కమిషన్ తన ఉత్తర్వులో పేర్కొంది. కమిషన్ బహిరంగ విచారణ జరిపించాలని నిర్ణయించి, ఆసక్తిగలవారు తమ నివేదనలు చేయాలని కోరుతూ పబ్లిక్ నోటీసు ఇచ్చి, పిటిషను ప్రతిని, సంబంధిత పత్రాలను కమిషన్ వెబ్‌సైట్లో పెడితే, వాటిని అధ్యయనం చేసి లిఖితపూర్వక నివేదనలు చేసి, బహిరంగ విచారణలో అభ్యంతరదారులు పాల్గొని తమ వాదనలు వినిపించటం ఎపిఇఆర్‌సి ఏర్పడినప్పటి నుండి పాటిస్తున్న ప్రామాణిక విధానం. కమిషన్ అలా చేయకుండా, తదుపరి విచారణకు అభ్యంతరదారులెవరూ హాజరు కాలేదని కమిషన్ తన ఉత్తర్వులో పేర్కొనటం బహిరంగ విచారణ జరపని తన వైఫల్యాన్ని సమర్ధించుకునేందుకు ఒక సాకు మాత్రమే. ఇలాంటి అంశాలపై బహిరంగ విచారణ జరపాలని చట్టంలో లేదని వాదిస్తున్న కమిషన్ పబ్లిక్ నోటీసు ఇవ్వకుండా తాను జరుపుతున్న విచారణకు అభ్యంతరదారులు హాజరై, తమ వాదనలను వినిపించడానికి ఏ చట్టం, ఏ నియమనిబంధనలు అనుమతి స్తున్నాయో, వీలు కల్పిస్తున్నాయో వివరించే నిజాయితీని ప్రదర్శించలేదు. ఈ పిటిషన్‌పై బహిరంగ విచారణ జరపాల్సిన అవసరం ఉందని డిస్కాంల తరపున కమిషన్‌కు విచారణ సందర్భంగా నివేదించటం గమనార్హం. పిపిఎలు, చార్జీలు, ప్రాజెక్టుల పెట్టుబడి వ్యయంపై ఎపిఇఆర్‌సి ఏర్పడినప్పటి నుండి బహిరంగ విచారణలు జరుగుతున్నాయనేది 25 ఏళ్ళ అనుభవం. అలా విచారణ జరపకుండా ఏ చట్టం కమిషన్‌కు అడ్డు రావటం లేదు.

త్రైపాక్షిక ఒప్పందం చేసుకునేందుకు 2021 నవంబరులో కమిషన్ అనుమతించే నాటికి, ప్రస్తుతం కూడా డిస్కాములు ఒకపక్క వేల మి.యూ మిగులు విద్యుత్‌ను చూపుతూ, మరోపక్క భారీగా మార్కెట్లో విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్న పరిస్థితి ప్రతి ఏటా కొనసాగుతున్నది. రోజువారీ, సీజన్ వారీగా హెచ్చుతగ్గులకు గురవుతున్న డిమాండుకు అనుగుణంగా వివిధ రకాల విద్యుత్ మిశ్రమం సాధ్యమైన మేరకు ఉండేలా చూడటంలో రాష్ట్ర ప్రభుత్వం, డిస్కాంల, కమిషన్ల నిర్ణయాల లోటుపాట్లను కొనసాగుతున్న ఈ పరిస్థితి నిర్ధారిస్తున్నది. మిగులు వల్ల తగ్గిస్తున్న థర్మల్ ఉత్పత్తిలో 90-95 శాతం పునరుత్పత్తి అయ్యే విద్యుత్ (ఆర్.ఇ)ను కొనుగోలు చేయటం వల్లనేనని, దీనివల్ల తమకు ఏటా రూ.5000 కోట్లకు పైగా నష్టం వాటిల్లుతున్నదని డిస్కాంలు పలుమార్లు పేర్కొన్నాయి. అయిదవ నియంత్రణా కాలానికి (2024-25 నుండి 2028-29 వరకు) విద్యుత్ అవసరాలు, తదితరాలపై గత కమిషన్ ఇచ్చిన ఉత్తర్వు, డిస్కాంల అంచనాలు, కేంద్ర విద్యుత్ అథారిటీ (సిఇఎ) సర్వేలను పరిగణించి అలా అనుమతించినట్లు కమిషన్ గత, ప్రస్తుత ఉత్తర్వులలో పేర్కొంది. గత కమిషన్ నాల్గవ నియంత్రణా కాలానికి విద్యుత్ అవసరాలకు ఉత్తర్వును, ఐదవ నియంత్రణా కాలానికి సూచన ప్రాయమైన ఉత్తర్వును ఇచ్చింది. 5, 6 నియంత్రణా కాలాలకు విద్యుత్ అవసరాలు, తదితర అంశాలపై విచారణ జరిపిన కమిషన్ ఇంకా ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంది. తాను అనుమతిచ్చే నాటికి కొనసాగుతున్న వాస్తవ పరిస్థితులను విశ్లేషించకుండా 7000 మె.వా సౌర విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకునేందుకు కమిషన్ అనుమతి ఇచ్చింది. సిఇఎ అంచనాలు సాధారణంగా అవసరానికి మించి ఉంటున్నాయని అనుభవం నిర్ధారిస్తున్నది. డిస్కాంల అంచనాలు డిమాండును సిఇఎ అంచనాల కన్నా ఏడాదికి పది వేల మి.యూ చొప్పున ఎక్కువగా చూపుతున్నాయి. దీనివల్ల ఒక పక్క మిగులు విద్యుత్ లభ్యత, మరోపక్క మార్కెట్లో భారీగా విద్యుత్ కొనుగోలు చేస్తున్న పరిస్థితి కొనసాగుతుంది.17 వేల మి.యూ సౌర విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వమే మొత్తం ఖర్చును భరిస్తున్నందున వినియోగదారులపై భారం ఉండదన్నది కమిషన్ వాదన. ఈ సౌర విద్యుత్ ధర డిస్కాంలు ప్రస్తుతం కొనుగోలు చేస్తున్న ఆర్ఇ సగటు ధర కన్నా యూనిట్‌కు 40-50 పైసల మేరకు తక్కువగా ఉంటుందని, అది వినియోగదారులకు ప్రయోజనకరమని కమిషన్ వాదన. ఇవి రెండూ అసంబద్ధమైన వాదనలే. అదానీ సౌర విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకొనడానికి కమిషన్ అనుమతించే నాటికి మార్కెట్లో పోటీ బిడ్డింగు ద్వారా తేలిన అతి తక్కువ సౌర విద్యుత్ ధరతో పోల్చాలి తప్ప, ఎ.పి డిస్కాంలు కొనుగోలు చేస్తున్న ఆర్.ఇ సగటు ధరతో పోల్చటం సరికాదు. అదానీ సౌర విద్యుత్ ధర యూనిట్‌కు రూ.2.49 ఆనాటికే పోటీ బిడ్డింగుల ద్వారా తేలిన అతి తక్కువ సౌర విద్యుత్ ధర యూనిట్‌కు రూ.2 కన్నా చాలా ఎక్కువ. అదానీ సౌర విద్యుత్‌కు అంతర్ రాష్ట్ర ప్రసార చార్జీలు, ప్రసార నష్టాల నుండి కేంద్ర ప్రభుత్వం మినహాయింపు ఇస్తున్నది గనుక ఆ విధంగా కూడా అది ప్రయోజనకరమన్నది మరో వాదన. ఈ మినహాయింపులకయ్యే వ్యయాన్ని ఎవరు భరించాలనేది కేంద్ర విధానంలో స్పష్టం చేయలేదు. ఇందుకయ్యే ఖర్చును కేంద్ర విద్యుత్ ప్రసార సంస్థ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు కేంద్రం సర్దుబాటు చేయటంలేదు. పిజిసిఐఎల్, ఇతర ప్రైవేటు సంస్థలు ఏర్పాటు చేసే ప్రసార వ్యవస్థల సామర్థ్యాన్ని ఉపయోగించుకున్న మేరకు గాకుండా, అవి ఉన్న ప్రాంతంలోని డిస్కాంలు పూర్తి ప్రసార సామర్థ్యం మేరకు మొత్తం ప్రసార చార్జీలను భరించే విధంగా సిఇఆర్‌సి అడ్డగోలు ఉత్తర్వు ఇచ్చింది. అంటే, కేంద్రం ఇచ్చినట్లు ప్రచారం చేసుకొంటున్న మినహాయింపుల మొత్తాన్ని కూడా డిస్కాంలు, అంటే వాటి వినియోగదారులు, భరించాల్సిన అంతర్ రాష్ట్ర ప్రసార చార్జీలలో సిఇఆర్‌సి చేర్చింది.ఈ సౌర విద్యుత్ కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ఖర్చును భరించడానికి, పిపిఎలకు, వాటికి కమిషన్ ఆమోదం తెలపటానికి ఏమీ సంబంధం లేదు. ప్రస్తుతం డిస్కాంలు, తరువాత కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వ్యవసాయ విద్యుత్ సరఫరా కంపెనీ (ఎపిఆర్ఎపిఎస్‌కామ్) పంపిణీ లైసెన్సుదారుగా కమిషన్ ఆమోదం పొందాక ఈ విద్యుత్‌ను వ్యవసాయ వినియోగానికి సరఫరా చేస్తాయి. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా ప్రభుత్వ విధానమైనా, అందుకు అవసరమైన సబ్సిడీని భరిస్తామని ప్రతి ఏటా చార్జీల ఉత్తర్వు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం కమిషన్‌కు లిఖితపూర్వకంగా తెలియజేస్తున్నది. భవిష్యత్‌లో రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విధానాన్ని యథాతథంగా కొనసాగిస్తాయని ఊహించటానికి ఆస్కారం లేదు. కొంత సబ్సిడీతో వ్యవసాయానికి ఎత్తిపోతల పథకాలు, ఇతర వ్యవసాయ అనుబంధ వినియోగదారులకు కొత్త డిస్కాం విద్యుత్ సరఫరా చేస్తుందా అనేది కూడా పరిశీలించాలి.

డిస్కాంలు పునరుత్పత్తి విద్యుత్ కొనుగోలు బాధ్యత (ఆర్‌పిపిఓ) ఉత్తర్వు కింద కొనుగోలు చేయాల్సిన ఆర్.ఇ ని పరిగణిస్తూ, ఈ 17,000 మి.యూ సౌర విద్యుత్‌ను కలిపినా కూడా%‌౫% కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆర్‌పిపిఓ నోటిఫికేషన్ ప్రకారం ఎ.పి డిస్కాంలు కొనాల్సిన ఆర్.ఇ ని కొనలేకపోతాయని తన ఉత్తర్వులో కమిషన్ పేర్కొంది. ప్రస్తుతం అమలులో ఉన్న కమిషన్ జారీ చేసిన ఆర్‌పిపిఓ ఉత్తర్వు ప్రకారం డిస్కాంలు కొనాల్సిన ఆర్.ఇ, లభ్యత, తేడా ఈ కింది విధంగా ఉన్నట్లు కమిషన్ తన ఉత్తర్వులో చూపింది.కమిషన్ ఇచ్చిన ఆర్‌పిపిఓ ఉత్తర్వు ప్రకారం డిస్కాంలు కొనాల్సిన కనీస ఆర్.ఇ ఉంటుంది తప్ప, కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ జారీ చేసే నోటిఫికేషన్లను బట్టి కాదు. ఆ నోటిఫికేషన్లు మార్గదర్శక సూత్రాలు మాత్రమే. ఆర్‌పిపిఓ కింద డిస్కాంలు కనీసం ఎంత ఆర్.ఇ ని కొని తీరాల్సిందీ నిర్ణయించాల్సింది కమిషనే. రెండవది, 2021 నవంబరులో త్రైపాక్షిక ఒప్పందం చేసుకునేందుకు డిస్కాంలకు కమిషన్ అనుమతి ఇచ్చే నాటికే డిస్కాంలు అవసరంలేని ఆర్.ఇ ని చాలా అధికంగా కొనుగోలు చేసి పైన వివరించిన ఇబ్బందులు, నష్టాలను ఎదుర్కొంటున్నాయి. వినియోగదారులపై అదనపు భారాలను మోపుతున్నాయి. కమిషన్ ఆ అనుమతి ఇచ్చే నాటికి 2022 జులై 22న, 2023 అక్టోబరు 20న కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆర్‌పిపిఓకు సంబంధించి జారీ చేసిన నోటిఫికేషన్లు ఉనికిలో లేవు. అందువల్ల, వాటి ఆధారంగా కమిషన్ 17000 మి.యూ సౌరవిద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకునేందుకు డిస్కాంలకు అనుమతి ఇచ్చిందని భావించటానికి ఆస్కారం లేదు. ఆ విద్యుత్ కొనుగోలు వల్ల, ప్రస్తుత, వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాలలో ఆర్‌పిపిఓ లో నిర్దేశించిన దానికి మించి డిస్కాంలు చాలా అధికంగా, వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాలలో ఏటా దాదాపు 50 శాతం మేరకు అధికంగా ఆర్.ఇ కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. దానివల్ల ఏర్పడే ఇబ్బందులు, వినియోగదారులపై పడే అదనపు భారాలను కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదు. అనవసరమైన ఆర్.ఇ కొనుగోలు వల్ల ఉత్పత్తి తగ్గించే థర్మల్ విద్యుత్‌కు చెల్లించాల్సిన స్థిర చార్జీలు, ఆర్.ఇ పీక్ డిమాండును తీర్చలేదు గనుక మార్కెట్లో అధిక ధరలకు కొనుగోలు చేసే విద్యుత్ వల్ల వినియోగదారులపై పడుతున్న, పడబోయే నివారించదగిన భారాలను కమిషన్ పట్టించుకోలేదు. అవసరానికి మించి ఆర్.ఇ కొనుగోలుకు గతంలో ప్రభుత్వం తీసుకున్న అడ్డగోలు నిర్ణయాల ప్రకారం డిస్కాంలు చేసుకున్న పిపిఏలకు అప్పటి కమిషన్ ఇచ్చిన ఆమోదాల వల్ల కొనసాగుతున్న ఇబ్బందులు, నష్టాలు, వినియోగదారులపై పడుతున్న నివారించదగిన భారాల అనుభవం నుండి ప్రస్తుత కమిషన్ గుణపాఠం తీసుకోకుండా అదే నష్టదాయక ఒరవడిని కొనసాగించిందని ఈ వ్యవహారం నిర్ధారిస్తున్నది.

# నిరంకుశత్వానికి చెంపదెబ్బ

న్యూస్‌క్లిక్ ఆన్‌లైన్ పోర్టల్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ అరెస్టు చెల్లదని, ఆయనను తక్షణమే విడుదల చేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యవాదులకు గొప్ప ఊరట. బిజెపి ప్రభుత్వానికి ఇది చెంపపెట్టు లాంటి తీర్పు. ప్రబీర్‌పై బనాయించిన కేసులకు సంబంధించి దర్యాప్తు సంస్థ ఏ ఒక్క ఆధారమూ చూపలేకపోయిందని జస్టిస్ గవాయి, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. అరెస్టు, రిమాండు విధింపు వంటి అన్ని సందర్భాల్లోనూ పోలీసులు చట్టపరమైన కనీస నియమాలను పాటించలేదని, మునుపటి తీర్పుల నిర్దేశాలను తుంగలో తొక్కారని ఘాటుగా వ్యాఖ్యానించింది. సుప్రీం తీర్పు నేపథ్యంలో ట్రయల్ కోర్టు బెయిలు ఇవ్వడంతో- బుధవారం రాత్రి తీహార్ జైలు నుంచి విడుదలైన 74 ఏళ్ల ప్రబీర్ పుర్కాయస్థ తన అక్రమ నిర్బంధాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా పోరాడిన జర్నలిస్టులకు, ప్రజాసంఘాలకు, ప్రగతిశీల శక్తులకు ధన్యవాదాలు తెలిపారు. "నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సుదీర్ఘ కాలంగా పోరాడుతున్నాను. ఇకపై కూడా అంతే పట్టుదలతో పోరాటం కొనసాగిస్తాను." అంటూ చెరగని చిరునవ్వుతో పిడికిలెత్తి ప్రకటించటం ఆయనలోని ధీరోదాత్తతను ప్రతిబింబిస్తోంది.

ఈ కేసు నిరాధారమైనదని, నిలవదని, ప్రభుత్వ నిర్బంధంలోని డొల్లతనం ఎప్పుడో ఒకప్పుడు బయటపడక తప్పదని మోడీ షా ద్వయానికి తెలియనిది కాదు. అయినా, ప్రశ్నించేవారిని భయపెట్టాలని అక్రమ నిర్బంధానికి బరి తెగించింది. అమెరికాకు చెందిన 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక గతేడాది ఆగస్టులో రాసిన తలాతోకా లేని కల్పిత కథనాన్ని ఊతంగా చేసుకొని, కుట్రకు ఉసిగొలిపింది. ప్రఖ్యాత విశ్వ విద్యాలయం జెఎన్‌యులో 70వ దశకంలోనే ఇంజినీరింగ్ విద్యను అభ్యసించి, ప్రజా పాత్రికేయుడుగా తనను తాను అంకితం చేసుకున్న ప్రబీర్ నిష్కళంక జీవితం తెరచిన పుస్తకం. అలాంటి జర్నలిస్టుపై దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నట్టుగా న్యూయార్క్ టైమ్స్ కట్టుకథలు అల్లింది. కేంద్ర ప్రభుత్వం దానిని సాకుగా చూపి, న్యూస్‌క్లిక్‌తో సంబంధం ఉన్న జర్నలిస్టుల ఇళ్లపై ఏకకాలంలో దాడులు చేయించి, భయోత్పాతం సృష్టించింది. ల్యాప్‌టాపులను, కంప్యూటర్లను స్వాధీనం చేసుకొంది. ప్రబీర్ పుర్కాయస్థను, హెచ్ఆర్ విభాగం మేనేజర్ అమిత్ చక్రవర్తిని అరెస్టు చేసి నిర్బంధించింది.

ఢిల్లీ కోర్టు ఆదేశించినా ఎఫ్ఐఆర్ కాపీని నిందితులకు కానీ, ఆయన కుటుంబ సభ్యులకు గానీ ఇవ్వలేదు. న్యూస్‌క్లిక్ బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసింది. అందులో పనిచేస్తున్న జర్నలిస్టులందరూ జడిసిపోయి, ఆధారం కోల్పోయి, న్యూస్‌క్లిక్ మూత పడిపోవాలని తలపోసింది.ఒక సాధారణ వెబ్ న్యూస్ పోర్టల్‌పై కేంద్రానికి ఇంత కక్ష ఎందుకంటే- ఢిల్లీ సరిహద్దుల్లో వీరోచితంగా సాగిన రైతుల ఉద్యమానికి న్యూస్‌క్లిక్ సంఘీభావంగా నిలబడింది. రైతుల పోరాటంలో న్యాయం ఉందని అనేక వ్యాసాలూ, కథనాలూ ప్రచురించింది. ఇది నచ్చని మోడీ ప్రభుత్వం- చైనా అనుకూల ప్రచారం నిమిత్తం న్యూస్‌క్లిక్‌కి విదేశీ నిధులు అందుతున్నాయంటూ అమెరికా పత్రిక అడ్డుగోలు కథనాన్ని అడ్డం పెట్టుకొని, నిరంకుశ చర్యలకు పాల్పడింది. బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాసిన, ప్రసారం చేసిన మీడియా సంస్థ లన్నింటిపైనా ఇలాంటి అణచివేతనే ప్రయోగించింది.